జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 14 సంచిక 342 విశాఖపట్నం | శుక్రవారం 27 ఆగష్టు 2021 | 8 పేజీలు | వెల : 5.00

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



## కాబూల్ ఎయిర్‌పోర్ట్ వద్ద భారీ పేలుళ్లు..

# 13 మంది మృతి

కాబూల్,ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్ ఎయిర్‌పోర్ట్ వద్ద భారీ పేలుళ్లు సంభవించాయి. 13 మంది చనిపోయారని, పలువురు గాయపడ్డారని రాయిటర్స్ వార్త సంస్థ తెలిపింది. మృతుల్లో అమెరికన్లు, ఆఫ్ఘన్ పౌరులున్నారు. ఒక పేలుడు ఎయిర్‌పోర్ట్ గేట్ బయట జరగ్గా మరో పేలుడు బ్యారన్ హెూటల్ వద్ద జరిగింది. ఘటనను అమెరికా రక్షణ శాఖ కార్యాలయం పెంటగాన్ కూడా ధృవీకరించింది. ఆత్మాహుతి దాడి కారణంగా పేలుళ్లు సంభవించాయని అనుమానిస్తున్నారు. పేలుళ్లకు ఐసిస్ కారణమయ్యుంటుందని తాలిబన్ చెబుతోంది.

## సుప్రీంకోర్టు నూతన

# జడ్జీల నియామకానికి రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ,ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: సుప్రీంకోర్టుకు తొమ్మిది మంది న్యాయమూర్తులను కొత్తగా నియమించేందుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ గురువారం ఆమోదం తెలిపారు. వీరిని నియమిస్తూ 'వారంట్స్ ఆఫ్ అపాయింట్‌మెంట్'పై సంతకం చేశారు. అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తులుగా నియమితులైన తొమ్మిది మందిలో ముగ్గురు మహిళలు ఉన్నారు. మరో విశేషం ఏమిటంటే, ఈ తొమ్మిది మందిలో ఇద్దరు తెలుగువారు భవిష్యత్తులో భారత దేశ ప్రధాన న్యాయమూర్తులయ్యే అవకాశం ఉంది. తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి అనే కీర్తిప్రతిష్ఠలు తెలుగు మహిళకు లభించే అవకాశం కనిపిస్తోంది. తెలుగువారైన జస్టిస్ బీవీ నాగరత్న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా



నియమితులయ్యారు. ఈమె 2027 సెప్టెంబరులో భారత ప్రధాన న్యాయమూర్తి అయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే సుప్రీంకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డు సృష్టిస్తారు. మరో తెలుగు తేజం పీఎస్ నరసింహ కూడా భారత ప్రధాన న్యాయమూర్తి అయ్యే అవకాశం ఉంది. సుప్రీంకోర్టులో మొత్తం 34 మంది న్యాయమూర్తులు ఉండాలి. ప్రస్తుతం 24 మంది జడ్జీలు మాత్రమే ఉన్నారు. ఈ నూతన నియామకాలతో అత్యున్నత (మిగతా 2లో..)

## కోవిడ్ రెండో దశ ముగిసిపోలేదు: కేంద్రం



న్యూఢిల్లీ, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: ఇండియా ఇప్పటికీ కోవిడ్ సెకెండ్ వేవ్ మధ్యలోనే ఉందని, కోవిడ్ ముప్పు ముగిసిపోలేదని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య కార్యదర్శి రాజేష్ భూషణ్ తెలిపారు. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో పలు పండుగలు ఉన్నందున ఆ రెండు నెలలు చాలా కీలకమవుతాయని చెప్పారు. కోవిడ్ నియమ నిబంధనలు అందరూ తప్పనిసరిగా పాటించాలని గురువారంనాడు మీడియా సమావేశంలో సూచించారు. కోవిడ్ వ్యాక్సిన్లు వ్యాధిని తగ్గిస్తాయే కానీ వ్యాధిని నిరోధించవని, వ్యాక్సిన్ వేయించుకున్నప్పటికీ ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని పేర్కొన్నారు.

కేరళలో లక్షకు పైగా యాక్టివ్ కేసులు

కాగా, కేరళలో కోవిడ్ కేసులు వేగంగా పెరుగుతున్నాయని ఆరోగ్య శాఖ తెలిపింది. గత వారంలో నమోదైన మొత్తం కేసుల్లో 58.4 శాతం కేసులు కేరళలోనే నమోదయ్యాయి. కేరళలో లక్షకు పైగా యాక్టివ్ కేసులు ఉన్నట్టు రాజేష్ భూషణ్ తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో 10,000 నుంచి లక్ష వరకూ యాక్టివ్ కేసులున్నట్టు చెప్పారు. మొత్తం నమోదైన యాక్టివ్ కేసుల్లో 51 శాతం ఒక్క కేరళలోనే ఉండగా, మహారాష్ట్రలో 16 శాతం, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో తక్కిన శాతం ఉన్నట్టు తెలిపారు. దేశంలోని 41 జిల్లాల్లో వీక్లీ పాజిటివిటీ రేటు 10 శాతం కంటే ఎక్కువ ఉందని చెప్పారు. మరోవైపు, కోవిడ్ తాజా పరిస్థితులను నిశితంగా గమనిస్తున్న కేంద్రం... కేరళ, మహారాష్ట్ర చీఫ్ సెక్రటరీలతో వర్చువల్ మీటింగ్‌లో పరిస్థితి సమీక్షించనుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## సాంకేతిక అంతరాల్లేని సమగ్ర

# అంతర్జాల విద్యావిధానం అవసరం: ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: అంతర్జాల విద్య, దూరవిద్యలో సమగ్ర విద్యావిధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని భారత గౌరవ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయడు సూచించారు. సమాజంలో ఉన్న సాంకేతిక అంతరాలను తొలగించి, సాంకేతిక వారథులను నిర్మించడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమానమైన విద్యావకాశాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యాలను మరింత మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఉందని, ఈ దిశగా కేంద్ర ప్రభుత్వ చేపట్టిన భారత్ నెట్ కార్యక్రమాన్ని మరింత వేగవంతంగా అమలుపరచాలని ఉపరాష్ట్రపతి సూచించారు.వెనుకబడిన వర్గాలకు కూడా సాంకేతికతను చేరువ చేయాల్సిన అవసరం ఉందన్న ఉపరాష్ట్రపతి, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అవసరమైన ఎలక్ట్రానిక్ వస్తువులను అందించడంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను వినియోగించడాన్ని ప్రాధాన్యతగా గుర్తించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్



లోని అనంతపురం జిల్లా కేంద్రీయ విశ్వవిద్యాలయం స్థాపనదినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అంతర్జాల వేదిక ద్వారా ఉపరాష్ట్రపతి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, ప్రాంత (మిగతా 2లో..)

## సముద్రంలో అల్లకల్లోలం..

### ముందుకొచ్చి.. వెనక్కి మళ్లి..

తూర్పుగోదావరి,ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: అంతర్వేదిలో మరోసారి సముద్రం వెనక్కి మళ్లింది. అన్నా చెల్లెలు గట్టు సమీపంలో 500 మీటర్లు ముందుకు వచ్చి, నాలుగు గంటల వ్యవధిలోనే మళ్లీ వెనక్కు వెళ్లింది. సముద్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, పౌర్ణమి పోటుతో అంతర్వేది బీచ్‌లో బుధవారం సముద్ర కెరటాలు ఎగసిపడ్డాయి. కెరటాలు తీరాన్ని దాటుకుని ముందుకు చొచ్చుకు రావడంతో స్థానికులు



భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నెలలో అమావాస్య పోటుతో ఆరు రోజులు పాటు ఉగ్రరూపం దాల్చిన సముద్రం ప్రస్తుతం పౌర్ణమి పోటుకు అదే రీతిలో భయపెడుతోంది. కెరటాల ఉధృతికి ఇప్పటికే బీచ్ ఒడ్డున ఉన్న షాపులు ధ్వంసమయ్యాయి. అలాగే షాపులకు చేర్చి కట్టిన పెద్ద భవనం కూడా కోతకు గురవుతోంది. ఇదిలా ఉండగా, మరోసారి సముద్రం వెనక్కి మళ్లింది.

## వారందరినీ క్షేమంగా తీసుకురావాలి: ఎంపీ మిథున్‌రెడ్డి

### అఫ్గనిస్తాన్‌లో పరిణామాలపై అఖిలపక్ష సమావేశం

### వైఎస్సార్‌సీపీ తరపున హాజరైన ఎంపీ మిథున్‌రెడ్డి



ఢిల్లీ, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: అఫ్గనిస్తాన్ పరిణామాలపై అఖిలపక్షం గురువారం సమావేశమైంది. తాజా పరిస్థితిని ఫ్లోర్‌లీడర్లకు విదేశాంగ శాఖ వివరించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీ మిథున్‌రెడ్డి హాజరయ్యారు. సమావేశం అనంతరం మిథున్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, అఫ్గాన్‌లో చాలా మంది తెలుగువాళ్లు పనిచేస్తున్నారని.. వారందరినీ క్షేమంగా తీసుకురావాలని కోరామని తెలిపారు. దేశ దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వ్యూహాలను రూపొందించాలని సూచించామని పేర్కొన్నారు. ప్రతి అంశంలో ఆచితూచి వ్యవహరిస్తామని విదేశాంగ మంత్రి చెప్పారని మిథున్‌రెడ్డి తెలిపారు.

# ముందస్తుతో టీడీపీకి ముప్పేనా..?

విజయవాడ, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: మరో మారు దేశంలో జమిలి ఎన్నికల గురించి చర్చ సాగుతోంది. నిజానికి గత అయిదారేళ్ళుగా జమిలి ఎన్నికలూ అంటూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెగ ఊదరగొడుతోంది. కానీ భారత్ లాంటి అతి పెద్ద దేశంలో ఒకేసారి పార్లమెంట్ కి అసెంబ్లీకి ఎన్నికలు జరిపించడం అంటే మామూలు విషయం కాదు. ఎన్నో ప్రాంతాలు, భాషాలు, అన్నింటికీ మించి రాజకీయ పార్టీలు ఉన్న దేశంలో ఒకే ఎన్నిక అంటే అది పెద్ద రికార్డే అవుతుంది. అయితే కేంద్రంలో ఉన్నది



బీజేపీ. దానికి నాయకుడు మోడీ. ఆయన ఎన్నో అసాధ్యాలను సుసాధ్యం చేశారు కాబట్టి జమిలి ఎన్నికలు దేశాన వచ్చినా ఆశ్చర్యం లేదు అంటున్నారు. అదే జరిగితే ఏపీలో రాజకీయ వాతావరణం ఎలా ఉంటుంది అన్నదే చర్చ. ఏపీలో రెండున్నరేళ్ళ క్రితం జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఓడి కుదేలయింది. కేవలం 23 సీట్లు మాత్రమే ఆ పార్టీకి వచ్చాయి. రెండేళ్ళుగా ఏపీలో ప్రతిపక్ష పాత్ర సవ్యంగా నిర్వహించడంలో టీడీపీ విఫలం అయింది అనే భావన ఉంది. ఏపీ వరకూ చూస్తే టీడీపీ ఒంటరి పోరాటం చేస్తోంది. ఈ రోజుకీ పొత్తులు కుదరలేదు. బీజేపీ దూరం పెడుతూంటే జనసేన నుంచి గ్రీన్ సిగ్నల్స్ రావడంలేదు. ఓ వైపు రోజు రోజుకు ఏపీలో టీడీపీ గ్రాఫ్ దిగజారుతూ వస్తోంది. ఈ క్రమంలోనే పార్టీలో జోష్ నింపేందుకు చంద్రబాబు గత యేడాది నుంచి జమిలీ అంటూ పెద్ద ఎత్తున హడావిడి చేస్తున్నారు. జమిలీ వస్తే మేం గెలిచేస్తాం అంటూ టీడీపీ నేతలు కూడా ఒక్కటే హంగామా చేస్తున్నారు. మరి గందరగోళం అయోమయంగా ఉన్న రాజకీయ వాతావరణంలో జమిలి అంటే టీడీపీ సన్నద్ధం కాగలదా ? అన్నది చర్చగా ఉంది. ఇంకో వైపు చూస్తే ఈ రోజుకీ ఏపీలో వైసీపీకి ఆదరణ ఉంది. కరోనా వంటి విషమ పరిస్థితులు ఉన్నా కూడా ఏపీలో సంక్షేమాన్ని జగన్ అసలు ఆపడంలేదు. సామాన్య, మధ్య తరగతి వర్గాల్లో ఈ కష్టాల్లో కూడా జగన్ డబ్బులు ఇవ్వడం ఆపలేదుగా ? అని చర్చించుకుంటున్నారు. దాంతో జగన్ తనకంటూ ఓటు బ్యాంక్ ని పటిష్టం చేసుకుని ముందుకు సాగుతున్నారు.అందువల్ల 2024 నాటికి ఎన్నికలు వస్తే ప్రభుత్వం మీద ఎంతో కొంత వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంటుంది కానీ ఇప్పటికిపుడు ఎన్నికలు అంటే మాత్రం టీడీపీ అసలు తట్టుకోలేదు అంటున్నారు. పైగా టీడీపీలో ఇప్పటికీ చాలా నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు సరైన అభ్యర్థులు లేని పరిస్థితి. ఒక విధంగా కేంద్రంలోని బీజేపీకి, ఏపీలోని వైసీపీకి కూడా ఈ జమిలి ఎన్నికల వల్ల భారీ లాభం కలుగుతుంది అన్న విశ్లేషణలు ఉన్నాయి. జమిలీతో ఏదే పొడిచేస్తాం అన్న ఊహల్లో ఉన్న టీడీపీకి నిజంగా ఎన్నికలు వస్తే మునుగుతాం ? అన్న వాస్తవం అయితే బోధపడట్లేదు.త



# భూ సమగ్ర సర్వే ప్రజలకు వరం

- జగనన్న పాలనలో ఆంధ్రప్రదేశ్ సుభిక్షం
- భూ సమస్యల సత్వర పరిష్కారానికి ఈ పథకం అమోఘం
- కష్టాలలో కూడా ఇష్టంతో పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్న
- ఉప ముఖ్యమంత్రి ,రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణ దాస్







కావలి, ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి : శాశ్వత భూ పరిష్కారానికి సమగ్ర సర్వే ప్రజలకు వరమని, జగనన్న పాలనలో ఆంధ్ర రాష్ట్రం భిక్షం గా ముందుకు వెళుతున్నదని ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు.గురువారం కావలి రురల్ మండలంలోని మన్నంగి దీన్నే గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైయస్సార్ జగన్ అన్న శాశ్వీత భూ హక్కు,భూరక్ష పథకం ను స్థానిక ఆర్డీవో శినానాయక్ అధ్యక్షత న స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు,జాయింట్ కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ,జిల్లా పంచాయతీ అధికారిని ధనలక్ష్మి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు సువర్ణ పాలన అందించేందుకు నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టేరన్నారు. రాష్ట్రంలో కష్ట కాలంలో కూడా ఇష్టంగా పరిపాలనను అందిస్తున్న ఒకే ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అలాగే ఈ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి భూ సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారం జరుగుతుందన్నారు. భూముల లో ఎలాంటి అవకతవకలు ఉన్నా ఈ సర్వే ద్వారా నిజమైన లబ్ధిదారులకు వస్తున్నదన్నారు.

**భూ సమస్యలు తలెత్తకుండా త్వరగా శాశ్వత పరిష్కారం చెపిస్తా: ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి**

కావలి నియోజకవర్గం లో భూముల లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసేందుకు ఈ పథకం ద్వారా శాశ్వత పరిష్కారం త్వరగా చేయిస్తానని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చెప్పారు. గురువారం రూరల్ మండలం మాన్నంగిదిన్నె గ్రామంలో జరిగిన వైయస్సార్ జగన్ అన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో గత టీడీపీ ప్రభుత్వం లో ఎన్నో భూ సమస్యలు ఉన్నాయన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఈ పథకం వలన ఎవరికి ఎలాంటి భూముల సమస్యలు తలెత్తకుండా త్వరగా పూర్తి చేస్తానన్నారు..

**భూ సర్వే వలన నిజమైన లబ్ధిదారులు కె భూమి: జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం ద్వారా జిల్లాలోని ప్రతి లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు చెప్పారు.కావలి రూరల్ మండలం మన్నంగిదీన్నే గ్రామంలో రిసర్వే క్షేత్రస్థాయి పరిశీలన పాల్గొన్న కలక్టర్ చక్రధర్ బాబు మాట్లాడుతూ శాశ్వత భూ హక్కు సమగ్ర సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి భూములు అవకతవకలు ఉన్న ప్రతి లబ్ధిదారులకు భూములను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, ఎంపిడివో అమ్మిశెట్టి సుబ్బారావు, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి పలువురు వైసీపీ నాయకులు, రెవెన్యూ సిబ్బంది, కార్యదర్శి లు వలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు నూతన జడ్జీల నియామకానికి రాష్ట్రపతి ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

న్యాయస్థానంలోని న్యాయమూర్తుల సంఖ్య 33కు చేరుతుంది. ఇక ఒక న్యాయమూర్తి పదవి మాత్రమే ఖాళీగా ఉంటుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా కొత్తగా నియమితులైన మహిళలు... జస్టిస్ బీవీ నాగరత్న (కర్ణాటక హైకోర్టు), జస్టిస్ బెలా ఎం త్రివేది (గుజరాత్ హైకోర్టు), జస్టిస్ హిమ కొహ్లి (తెలంగాణా హైకోర్టు). అత్యున్నత న్యాయస్థానానికి ఒకేసారి ముగ్గురు మహిళా న్యాయమూర్తులు నియమితులు కావడం మన దేశ చరిత్రలో ఇదే తొలిసారి. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు కొత్తగా నియమితులైన తొమ్మిది మందిలో, సీనియర్ అడ్వకేట్ పీఎస్ నరసింహ (సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్), జస్టిస్ ఏఎస్ ఓఖా (కర్ణాటక హైకోర్టు), జస్టిస్ విక్రమ్ నాథ్ (గుజరాత్ హైకోర్టు), జస్టిస్ జేకే మహేశ్వరి (సిక్కిం హైకోర్టు), జస్టిస్ సీటీ రవి కుమార్ (కేరళ హైకోర్టు), జస్టిస్ ఎంఎం సుందరేశ్ (మద్రాస్ హైకోర్టు) ఉన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం నూతన న్యాయమూర్తుల నియామకం కోసం గత వారం చేసిన సిఫారసులను రాష్ట్రపతి ఆమోదించారు.

## బెర్తు కోసం రజనీ దూకుడు



గుంటూరు, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: లేటుగా రాజకీయాల్లోకి వచ్చినా లేటెస్టుగా రాజకీయాలు చేయడం అలవాటు చేసుకున్న నాయకురాలు.. చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజని. ఆది నుంచి కూడా ఆమె దూకుడు సెపరేటు. ఆమె ఎప్పుడు ఏం మాట్లాడినా.. ఏం చేసినా.. సంచలనమే. ఇక, కరోనా సమయంలో ఎమ్మెల్యేలు, నాయకులు అందరూ ఎక్కడికక్కడ మౌనంగా ఇంటి పట్టునే ఉన్నారు. అంతేకాదు, ఏ కార్యక్రమాలు కూడా నిర్వహించడం లేదు. దీంతో తలతిరిగిన నాయకులు కూడా ప్రచారానికి దూరమయ్యారు. ఇలాంటి సమయంలోనూ ఉవ్వెత్తున ప్రచారంలో ముందున్నారు విడదల రజనీ. ఇక స్థానికంగా చిలకలూరిపేట మీడియాతో పాటు జిల్లా మీడియాకు కూడా నిత్యావసరాలు రెండు, మూడు సార్లు సరఫరా చేసి మీడియాను కూడా ఆకర్షించేశారు.కొవిడ్ సమయంలోనూ తన నియోజకవర్గంలో ప్రజలను అలెర్ట్ చేస్తున్నారు రజనీ. ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో నిత్యం ప్రజలకు టచ్‌లో ఉంటున్నారు. తన సందేశాలు వినిపిస్తున్నారు. దీంతో ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్ లో మంచి ఫాలోయింగ్‌ను కూడా ఆమె సంపాయించుకున్నారు. దీంతో ఇప్పుడు ఏ నోట విన్నా విడదల రజనీ పేరే వినిపిస్తోంది. పైగా తన నియోజకవర్గంలో ప్రత్యక్షంగా కార్యక్రమాలు నిర్వహించాల్సిన సమయంలోనూ ఆమె తన ఫొటోతో పెద్ద పెద్ద కటౌట్‌లను ఏర్పాటు చేసుకుంటున్నారు. వాస్తవానికి ఇలాంటి పెద్ద పెద్ద పోస్టర్లు.. కటౌట్లు ఏర్పాటు చేసుకున్నప్పుడు.. స్థానికంగా ఉన్న ఎంపీ లేదా సీనియర్ నేతల ఫొటోలు కూడా ఏర్పాటు చేసుకుంటారు.కానీ, రజనీ మాత్రం సీఎం ఫొటో.. తన ఫొటో తప్ప ఇంకెవరికీ ప్రాధాన్యం ఇవ్వడం లేదు. కొద్ది రోజుల పాటు సీఎం ఫొటోలు కూడా లేకపోవడంతో సొంత పార్టీ నేతల్లోనే విమర్శలు వచ్చాయి. పట్టణం నడిబొడ్డున ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో సీఎం ఫొటో లేకపోవడంతో జిల్లా స్థాయిలో చర్చ జరిగింది. అప్పటికప్పుడు సీఎం ఫొటో తెచ్చి అక్కడ అతికించారన్న టాక్ కూడా ఉంది. ఇక విడదల రజనీ ఫొటోల్లో స్థానిక సీనియర్ నేత మర్రి రాజశేఖర్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు ఫొటోలు కూడా లేని పరిస్థితి. ఇక రాష్ట్రానికి సంబంధించి ఏవైనా కీలక ప్రాజెక్టులు వచ్చినా కూడా వాటిని తేవడంలో విడదల రజనీ పాత్రే కీలకం అని.. తానే జగన్‌తో మాట్లాడి వీటిని రాష్ట్రానికి తెచ్చేలా చేశానని పోస్టర్లు వేసుకుని ప్రచారం చేసుకుంటున్నారట.ఏపీలో కొత్త పారిశ్రామిక విధానాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన వచ్చిన కొద్ది నిమిషాలకే ఎమ్మెల్యే రజనీ ఫొటోలతో పోస్టర్లు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. చివరకు ఈ ప్రచారం ఏ రేంజ్‌కు వెళ్లిందంటే చిలకలూరిపేటకు శ్రీశైలం జలాలకు ఎలాంటి సంబంధం లేదు. అయితే అక్టోబర్ నాటికి వెలిగొండ జలాలు పరవళ్లు అంటూ ఆమె ఓ రేంజ్‌లో ప్రచారం చేసుకుంటున్నారు. చిలకలూరిపేటలో అతీగతీ లేకుండా ఉన్న ఆటోనగర్‌ను పట్టించుకోని విడదల రజనీ ? తిరుపతి, విశాఖపట్నం సైన్స్ సిటీలపై పోస్టర్లు వేయడం ఏంటని నియోజకవర్గ ప్రజలు భగ్గుమంటున్నారు. ఆమె సోషల్ మీడియా పోస్టులు చూస్తే సీఎం జగన్‌కు, మంత్రులకే రాని విధంగా లైకులు, షేర్లు, వ్యూస్ వస్తున్నాయట. ఇప్పుడు ఈ విషయం వైసీపీ వర్గాల్లో భారీగా చర్చకు వస్తోంది. ఇదంతా పెయిడ్ గేమ్ అని కూడా కొందరు చెపుతున్నారు.మొత్తంగా ప్రచారంలో సీఎం జగన్‌కు మించిపోయేలా విడదల రజనీ దూకుడుగా ముందుకు వెళ్తున్నారని అంటున్నారు పరిశీలకులు. అదే సమయంలో ఆమె టార్గెట్‌లు కూడా చాలా పెద్దగానే ఉన్నాయని చెబుతున్నారు. ఇటీవల జరిగిన ఇద్దరు మంత్రుల కూర్పులో బీసీ కోటాలో తనకు ఛాన్స్ దక్కించుకునేందుకు తుది వరకు కూడా ఆమె ప్రయత్నాలు సాగించారని అంటున్నారు. అయితే, ఈ ఛాన్స్ మిస్సవడంతో వచ్చే ఏడాది తర్వాత జరిగే మంత్రి వర్గం విస్తరణలో తనకు బెర్త్ దక్కించుకునేందుకు ఇప్పటి నుంచే ఇలా ప్రచార పర్వంలో దూసుకుపోతే.. బెటరని ఆమె ఆలోచిస్తున్నట్టుగా కనిపిస్తోందని అంటున్నారు పరిశీలకులు. మొత్తానికి ప్రచారంలో వైఎస్సార్ సీపీ నేతలను రజనీ వెనక్కినెట్టేసారనే ప్రచారం జరుగుతోంది.

# సాంకేతిక అంతరాల్లేని సమగ్ర అంతర్జాల విద్యావిధానం అవసరం: ఉపరాష్ట్రపతి

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధితోపాటు దేశ ఆర్థికాభివృద్ధిలో ఉన్నతవిద్య కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. అనంతపురంలోని ఈ విశ్వవిద్యాలయం జిల్లాతోపాటు రాయలసీమ ప్రాంతంలోని యువత శక్తిసామర్థ్యాలను వెలికితీసి ఈప్రాంతాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించే విధంగా, విద్యారంగానికి మరింత ఊతమిచ్చే ఉద్దేశంతో వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వ చొరవను అభినందించిన ఉపరాష్ట్రపతి, రాయలసీమ చరిత్రకు మూలమైన మహోన్నత విజయనగర సామ్రాజ్య వైభవ స్ఫూర్తితో, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో, భవిష్యత్ సవాళ్ళకు అనుగుణంగా ఈ విశ్వవిద్యాలయం విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. భారతదేశ విశ్వవిద్యాలయాల ప్రపంచీకరణ జరగాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పిన ఉపరాష్ట్రపతి, అంతర్జాతీయంగా ఉత్తమ విద్యాసంస్థలు విశ్వవ్యాప్తంగా తెలివితేటలు కలిగిన విద్యార్థులను ఆకర్షిస్తూ వారి మేధస్సుకు మరింత పదును పెడుతూ ఉత్తమ విద్యాసంస్థలుగా నిలుస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వారిలో భారతీయ విద్యార్థుల సంఖ్య ఎక్కువగానే ఉన్నాయని అభిప్రాయపడిన ఆయన, విద్యార్థుల శక్తి సామర్థ్యాలను తమ దేశపు ఆర్థికాభివృద్ధికి సద్వినియోగపరుచుకుంటున్నాయని, మనం సైతం ఇదే స్థాయికి చేరాలని సూచించారు. విద్యార్థులు, అధ్యాపకులు కూడా వివిధ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలన్న ఉపరాష్ట్రపతి, భారతీయ విశ్వవిద్యాలయాలు గ్లోబల్ క్యాంపస్ (అంతర్జాతీయ ప్రాంగణాలు)లను ప్రారంభించేందుకు చొరవతీసుకోవాలన్నారు. తద్వారా మన వర్సిటీల బ్రాండ్ వాల్యూ పెరగడంతోపాటు భారతీయ విద్యావిధానానికి అంతర్జాతీయంగా గుర్తింపు తీసుకొచ్చేందుకు వీలవుతుందన్నారు. ఇలాంటి అవకాశాల సృష్టి ద్వారా ఉపాధికల్పనకు, తద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి బాటలు పడతాయని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. భారతీయ భాషల్లో ఆన్‌లైన్ కోర్సుల కొరతను ప్రస్తావిస్తూ, ఎడ్యుటెక్ రంగంలోని ప్రైవేటు సంస్థలు, ప్రాంతీయ భాషల్లో కోర్సుల రూపకల్పనకు నడుంబిగించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల అఖిల భారత సాంకేతిక విద్యామండలి రూపొందించిన బహుభాషా (11 భారతీయ భాషల్లో) అనువాద సాంకేతికతను ఉపరాష్ట్రపతి ప్రస్తావించారు. ఈ దిశగా మరిన్ని ప్రయోగాలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక విద్య, అంతర్జాల విద్య సమాజంలోని కొందరికి మాత్రమే అందుబాటులో ఉంటున్నాయని, అందుకే ఈ అంశాలకు సంబంధించి భారతదేశంలో విద్యను ప్రజాస్వామ్యీకరణ చేయాల్సిన అవసరం ఉందని ఉపరాష్ట్రపతి సూచించారు. గతంలో భారతదేశం విశ్వగురువుగా వెలుగొందిన విషయాన్ని గుర్తుచేసిన ఉపరాష్ట్రపతి, నలంద, తక్షశిల, పుష్పగిరి వంటి విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ విద్యార్థులకు మార్గదర్శనం చేశాయన్నారు. మరోసారి ఆ విశ్వగురు పీఠాన్ని భారత్ అధిరోహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషిచేయాలని ఆయన సూచించారు. గతేడాది కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానం 2020 (ఎన్ఈపీ) ద్వారా భారతీయ విద్యారంగంలో పరిపూర్ణమైన మార్పులు రానున్నాయని ఉపరాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు. మానవీయ శాస్త్రం (హ్యుమానిటీస్), సామాజిక విజ్ఞానం (సోషల్ సైన్సెస్), నైతిక విలువలు, భారత జాతీయత తదితర అంశాలపై నూతన విద్యావిధానం ప్రత్యేకమైన దృష్టిసారించిందన్నారు. ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయాలు కృత్రిమ మేధ, బిగ్ డేటా వంటి అధునాతన సాంకేతికతలను వినియోగించుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో అభ్యాసన ప్రక్రియలో ఎన్నో సానుకూల మార్పులు వచ్చాయని, వీటన్నింటినీ సద్వినియోగం చేసుకుంటూ విద్యాసంస్థల సర్వతోముఖాభివృద్ధికి కృషి జరగాలన్నారు. విశ్వవిద్యాలయాల విద్యార్థులు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో చొరవతీసుకునేలా, ప్రారంభం నుంచే వారిలో సృజనాత్మకతను ప్రోత్సహించేలా విద్యాసంస్థలు–పారిశ్రామిక సంస్థల మధ్య సమన్వయాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఉపరాష్ట్రపతి సూచించారు. దీంతోపాటుగా విద్యార్థులను సమాజంతో మమేకం చేసే వివిధ కార్యక్రమాలను కూడా చేపట్టాలన్నారు. చదువుతో పాటు, విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకోవాలని దిశానిర్దేశం చేసిన ఉపరాష్ట్రపతి, ముఖ్యంగా రాయల కాలం నాటి భారతదేశ సాంస్కృతిక వైభవ ఘనతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఇటీవల హంపి పర్యటన గురించి ప్రస్తావించిన ఆయన, ఇలాంటి చారిత్రక ప్రదేశాల గురించి యువత తెలుసుకోవాలని, తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెరుగుతాయన్నారు. యువతరం మనవైన విలువలను అందిపుచ్చుకుని నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఉన్నత్ భారత్ అభియాన్‌లో భాగంగా కేంద్రీయ విశ్వవిద్యాలయం (అనంతపూర్) ఆరు గ్రామాలను దత్తత తీసుకోవడాన్ని ఉపరాష్ట్రపతి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సమాజం పట్ల అవగాహన పెరుగుతుందన్నారు. జాతీయ నూతన విద్యా విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలను అభినందించిన ఉపరాష్ట్రపతి, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ దిశగా చొరవ తీసుకోవాలని సూచించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం సైతం చొరవ తీసుకుని నిధుల కేటాయింపు చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పిన ఆయన, విశ్వవిద్యాలయాలకు సాధ్యమైనంతలో అన్ని రకాల సహాయాలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో పోతన పద్యాన్ని ఉదహరిస్తూ, విద్య గొప్పతనాన్ని తెలియజేసిన కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి డా. సుభాష్ సర్కార్ ను ఉపరాష్ట్రపతి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డాక్టర్ సుభాష్ సర్కార్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్, అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య, విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్ఏ కోరితోపాటు అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు అంతర్జాల వేదిక ద్వారా పాల్గొన్నారు.

# కేంద్రం దృష్టికి జర్నలిస్టుల సమస్యలు

**–జర్నలిస్టుల సమస్యలపై బీజేపీ నేషనల్ సెక్రటరీ వై.సత్య కుమార్‌కు వినతి పత్రం అందజేసిన ఎన్.ఏ.ఆర్.ఎ నాయకులు**



హైదరాబాద్, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా విపత్తు నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రశ్నార్థకంగా మారిన మీడియా రంగం సమస్యలు, వాటిల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారంపై నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఎన్.ఎ.ఆర్.ఎ) ప్రత్యేక శ్రద్ధపెట్టింది. దీనిలో భాగంగా గురువారం హైదరాబాద్ లోని శుభం హొటల్ లో భారతీయ జనతా పార్టీ నేషనల్ సెక్రటరీ వై. సత్య కుమార్ కు నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ సౌత్ ఇండియా నాయకులు శ్రీనివాస మూర్తి, అజయ్ ప్రకాష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నాయకులతో కలిసి వినతిపత్రం అందజేసి జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు..ఈ సందర్భంగా బీజేపీ నేషనల్ సెక్రటరీ వై. సత్య కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగే వరకూ కృషి చేస్తానని ఎన్.ఎ.ఆర్.ఎ నాయకులకు తెలిపారు.. నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ సౌత్ ఇండియా సెక్రటరీ శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడిటేషన్, ఆరోగ్య బీమా, వ్యక్తిగత ప్రమాద బీమా, ఇళ్ల స్థలాల మంజూరు, జర్నలిస్ట్ పిల్లలకు ఉచిత విద్య, జర్నలిస్ట్ లను "కరోనా వారియర్స్" గా గుర్తించడం తదితర క్షేత్రస్థాయి సమస్యలపై బీజేపీ నేషనల్ సెక్రటరీ వై. సత్య కుమార్ కు వినతిపత్రం అందజేసినట్లు శ్రీనివాసమూర్తి తెలియజేశారు.. జర్నలిస్టుల జీవితాలకు భరోసా కల్పించాలని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన మీడియా మిత్రులకు కోటి రూపాయల పరిహారం ఇచ్చి ఆయా కుటుంబాలను ఆదుకోవడంతో పాటు వర్కింగ్ జర్నలిస్టులకు ఆర్థిక భద్రత, బీమా, ఉచిత వైద్య సదుపాయాలను కల్పించాలని శ్రీనివాసమూర్తి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ అజయ్ ప్రకాష్ మాట్లాడుతూ కరోనావైరస్ కష్టాలు మీడియా రంగాన్ని ఎలా ప్రభావితం చేశాయన్నది ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదని, అయితే, ఈ మధ్య జర్నలిస్టులకు సంబంధించిన సంక్షేమ, బీమా రక్షణ వంటి కార్యక్రమాలు సక్రమంగా అమలుజరగడం లేదన్నారు. "కరోనా విపత్తు నేపథ్యంలో కూడా ప్రభుత్వం కనీసం వాటి పునరుద్ధరణ, అమలుపై దృష్టిపెట్టని ఫలితం ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న జర్నలిస్టులకు మరణ శాపంగా మారింది. కరోనా వచ్చిన జర్నలిస్టులకు వైద్యం చేయించుకుంటున్న జర్నలిస్టులకు ఒక్కొక్కరికి రెండు లక్ష రూపాయలు ఇవ్వాలని, కరోనా సమయంలో ప్రతి జర్నలిస్ట్‌కు నెలకి 20,000 ఆర్థిక సహాయం అందించాలని డిమాండు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నాయకులు శేష సాయి, శ్రీ రాములు, మహేంద్ర, రవీందర్ రెడ్డి, మనోహర్, రాజేంద్ర పాల్గొన్నారు..



## పారిశ్రామిక విద్యుత్ వాడకం దారుల సమస్యల గురించి తెలుసుకున్న భీమేష్

గుంటూరు, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ రెగ్యులేషన్ కమిటీ సలహా మండలి సభ్యులు భీమేష్ గంద్రజుపల్లి పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించి వారికి సంబంధించిన సమస్యలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలిలో సలహా మండలి సభ్యులు గా పారిశ్రామిక వేత్తలు ప్రతినిధిగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు అని, అదేవిధంగా చైర్మన్ కి ధన్యవాదాలు తెలిపారు. స్థానిక ధనేల్ ప్లాస్టిక్ ఇండస్ట్రీ అధినేత జయకుమార్ ఈ ప్రాంత పరిశ్రమలకు అంతరాయము లేని విద్యుత్ కావాలి అని కోరిన నేపద్యంలో స్థానిక అధికారులతో చర్చి0చడము జరిగింది. ఈ యొక్క సమస్య పరిష్కారం కోసమే ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకు వెళ్తాను అని అన్నారు పారిశ్రామిక వేత్తల ప్రతినిధిగా విద్యుత్ వినియోగదారుల సమస్యలు కమిషన్ దృష్టి కి తీసుకువెళ్లి వారి ప్రతినిధిగా పనిచేస్తాను అని పేర్కొన్నారు.. ఈ యొక్క కార్యక్రమనిర్వాహకులకు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

## డాడిస్ రోడ్ కంపేనీ నరసరావుపేట డీలర్ షిప్ స్వర్ణ నాగరాజు ఎంపిక




నరసరావుపేట, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: డాడీస్ రోడ్ మొబైల్ ఆర్ కోడ్ నరసరావుపేట డీలర్ షిప్ ని గుంటూరు ఫ్రాంచైజర్ శ్రీనివాస్ గౌడ్ నరసరావుపేట చిలకలూరిపేట సత్తెనపల్లి గురజాల కి నరసరావుపేట ప్రాంత స్వర్ణ నాగరాజు కి ఎంపిక చేయడం జరిగింది. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క కంపెనీ డీలర్ షిప్ తీసుకోవడం వల్ల నరసరావుపేట పరిసర ప్రాంత ప్రజలుకు ఈ %ు% ఆర్ కోడ్ వల్ల పార్కింగ్ నిషేధం మరియు వాహనదారుల వాహన పత్రాలు మరియు రోడ్డు ప్రమాదాలు నివారణ అత్యవసర లైవ్ లోకేషన్ రక్తదాన సదుపాయం వంటి ఉపయోగాలు ఈ మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు ఈ మొబైల్ అప్లికేషన్ ఆర్ కోడ్ ధర కేవలం 500 రూపాయలు మాత్రమే అలాగే ఈ ఆర్ కోడ్ లైఫ్ టైం వ్యాలిడి ఉంటుంది ఒకసారి మాత్రమే కొనుగోలు చేస్తే సరిపోతుంది అన్నారు ఈ ఆర్ కోడ్ వాటర్ ప్రూఫ్ తో పని చేస్తోంది అని అలాగే అన్నారు ఆర్ కోడ్ తీసుకున్నే సమయంలో వాహనదారుడి సమాచారం అప్లికేషన్ లో పొందుపరచవలసి వస్తుంది అయితే ఈ వ్యక్తిగత సమాచారం ఎవరికి షేర్ అవ్వడం జరగదు అని అన్నారు.



## మదర్ తెరిస్సా 111వ జయంతి

ఏలూరు, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు మదర్ తెరిస్సా 111వ జయంతి పురస్కరించుకుని మదర్ తెరిస్సా రాష్ట్ర బిల్లింగ్ వర్కర్స్ అసోసియేషన్ వారు మదర్ తెరిస్సా 111వ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ గారు విచ్చేశారు గౌరవ ఎంపి కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ సేవా మూర్తి మదర్ తెరిస్సా సేవా మార్గంలో నడవాలని వారి సేవలను కొనసాగించాలని మదర్ తెరిస్సా అమ్మ కు 111వ జయంతి శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు అసోసియేషన్ ఏర్పాటు చేసిన స్థలంలో శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు నాయకులు అసోసియేషన్ పెద్దలు శ్రామికులు అభిమానులు భారీగా పాల్గొన్నారు......

## జగనన్న హౌసింగ్ కాలనీల పేరు జగనన్న చేపల చెరువులుగా నామకరణం చేస్తే బాగుంటుందన్న డా.చదలవాడ



నరసరావుపేట, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్–ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు జగనన్న కాలనీలు మరియ లోతట్టు ప్రాంతాలు గురువారం ఉదయం ద్విచక్ర వాహనం, ఆటో లపై పర్యటించారు.రాష్ట్రంలో నిర్మాణం జరుగుతున్న జగనన్న హౌసింగ్ కాలనీల పేరు జగనన్న చేపల చెరువులుగా మారిస్తే బాగుంటుందని అన్నారు.రాష్ట్రంలో నిన్నటి నుంచి కురుస్తున్న వర్షానికి కాలనీలన్నీ నీటిమయం అయ్యాయని అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలను నివాసయోగ్యం కాని ప్రదేశాలలో ఇవ్వడం జరుగుతున్నది అని ప్రతిపక్షంగా ఆరోజే చెప్పడం జరిగిందని,వారి యొక్క నాయకులకు లబ్ధి చేకూర్చడం కొరకు ఎంతో గొప్పగా ఆర్భాటంగా లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని చెప్పి,ఎకరం 4 నుండి 5 లక్షలకు కొని దానిని 25 లక్షల రూపాయల వరకు ప్రభుత్వానికి అంటగట్టి నాయకుల జేబులు నింపడమే కాకుండా, ఈ రోజు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణం చేపట్టకపోతే స్థలాన్ని



లాగేసుకుంటామని చెప్పి, నిర్మాణము మీ సొంత డబ్బుతో నిర్మించుకోవాలని తర్వాత మీ ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుంది అని చెప్పి లబ్ధిదారులను బెదిరించడమే కాకుండా కనీసం వారికి అవసరమైనటువంటి బిల్డింగ్ మెటీరియల్ సరఫరా చేసుకునేందుకు రోడ్డు మార్గాలు కానీ, నీటి వసతి గాని, కరెంటు సౌకర్యం గాని లేకుండా నిర్మాణాలు ఏ విధంగా చేపడతారన్నారు.నిన్నటి నుంచి కురుస్తున్న చిన్నపాటి వర్షానికి వైయస్సార్ హౌసింగ్ కాలనీలు చేపల చెరువులను తలపిస్తున్నాయని నిజంగా పేదలపై ప్రేమ ఉన్నట్టయితే వారికి అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాత నిర్మాణాలు చేపడితే బాగుంటుందని హితవు పలికారు.




## ఘనంగా శ్రీనివాసరాజు పుట్టినరోజు వేడుకలు

ఏలూరు, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆశయాలకు అనుగుణంగా ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ గారు మరియు దెందులూరు శాసనసభ్యులు కోటార్ అబ్బయ్య చౌదరి గారి ఆశీస్సులతో జిల్లా ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు మొండికోడు మాజీ సర్పంచ్ పెన్మెత్స. శ్రీనివాసరాజు పుట్టినరోజు వేడుకలను ఏలూరులోని అశోక్ నగర్ ఆయన నివాసంలో ఉదయం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్,లంక గ్రామాల నాయకుల,అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ చేశారు. ఈసందర్బంగా శ్రీనివాసరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రభాస్ అభిమానులు, లంక గ్రామాల నాయకులు మాట్లాడుతూ... జిల్లా ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ ద్వారా శ్రీనివాసరాజు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని,అలాగే మొండికోడు గ్రామ సర్పంచ్ గా ఆయన గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పనులు చేశారని అన్నారు. మొండికోడు ఎంపిటిసిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీనివాసరాజు త్వరలోనే ఏలూరు మండల ఎంపీపీ గా బాధ్యతలు చేపట్టి మండలాన్ని మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన అందరికీ శ్రీనివాసరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో దెందులూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్. వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు తేరా.అనంద్, మొండికోడు, గుడివాక లంక,కొక్కిరాయి లంక గ్రామాలకు చెందిన నాయకులు,కార్పొరేటర్ ఏలూరుకు చెందిన పుర ప్రముఖులు, ప్రభాస్ అభిమానులు,పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. కూచిపూడి భాస్కర్ గారు (బాపనయ్య), మరియు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## అన్‌లైన్ క్లాసులు పెడితే కఠిన చర్యలు : మంత్రి సురేష్



అమరావతి, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: ఆన్‌లైన్ క్లాసులు ప్రత్యామ్నాయం మాత్రమేనని ఎపి విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. పాఠశాలలు, కాలేజీలు తెరిచాక కూడా ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాజాగా ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల్లోని కొన్ని పాఠశాలలలో కరోనా కేసులు నమోదవుతున్న సంగతి వాస్తవమేనని తెలిపారు. 10 కన్నా ఎక్కువ కేసులు నమోదవుతున్న ప్రాంతాల్లో పాఠశాలలు ప్రారంభించవద్దని గతంలోనే ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. పాఠశాలలు, కాలేజీల్లో ఫీజులకు సంబంధించి 53, 54 జీవోలను జారీ చేశామని పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, కరోనా వైరస్ వ్యాప్తి తగ్గుముఖం పట్టడంతో ఎపిలో ఈ నెల 16 నుంచి పాఠశాలలు తెరుచుకున్న సంగతి తెలిసిందే. అయితే, కరోనా థర్డ్ వేవ్ వచ్చే అవకాశాలు ఉన్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తుండటంతో తల్లిదండ్రులు ఆందోళనలో పడ్డారు.

## పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సేవలు భేష్

కావలి ఆగస్ట్ 27, ప్రజాపాలన ప్రతినిధి : పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సేవలు భేష్ అని పలువురు పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.సీనియర్ పాత్రికేయులు జలదంకి ప్రభాకర్ అంత్యక్రియలను హిందూ సంప్రదాయం ప్రకారం నిర్వహించి ప్రజల మన్నలను పొందారు.కరోన సమయంలో బంధువులు కూడా దగ్గరికి రాని పరిస్థితులో ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా వారి సంప్రదాయల ప్రకారం కర్మకాండలు జరిపే వారని వీరి చేస్తున్న సేవలకు ప్రతి ఒక్కరు ఫిదా అయ్యారు.కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు ఎవరిని సన్మానించాలో అర్ధంగాని పరిస్థితిలో ఉన్నారని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు.ఒక ప్రభుత్వ వైద్యుడికి ఇటీవల జాతీయ పురస్కారం రావడంతో కొంతమంది హడావుడి చేసి కోళ్లు కోసుకున్నారని . కనీసం కరోన సమయంలో సొంతనిధులతో పేదవాడికి సహాయం అందించిన దాఖలాలు లేవని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా స్వచ్ఛంద సేవా సంస్థలు కష్టపడ్డవారిని గుర్తించి సన్మానించాలని ,పాపులర్ ఫ్రంట్ అఫ్ ఇండియా సభ్యులు సిరాజ్ ,జిలాని ,సాజిద్ లు చేస్తున్న సేవలు గుర్తించి సన్మానించాలని పలువురు ప్రముఖులు ఆశాభావం వ్యక్తం చేశారు.

PAY BACK TO SOCIETY SNEHA CLUB
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS
గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 27, ఆగష్టు 2021

# అసైన్డ్ చట్ట సవరణ ఎవరి కోసం ?

పేదలకిచ్చిన అసైన్డ్ భూములు, ఇళ్ళ స్థలాలు లబ్ధి పొందినవారు, వారి వారసులు తరతరాలుగా అనుభవించాలేగానీ అమ్మకూడదు. ఇతరులు కొనకూడదు. గత తెలుగుదేశం ప్రభుత్వం 20 సంవత్సరాల తరువాత అమ్ముకోవచ్చని సవరిస్తే...ఇప్పటి వైసిపి ప్రభుత్వం పదేళ్ళకు కుదించింది. అమ్ముకోవచ్చని చట్టమే సవరిస్తే పేదల చేతుల్లో ఉన్న చారెడు భూమి కూడ మిగలదు. 'భూమి అనేది కేవలం ఆర్థిక వనరే కాదు. ఆత్మ గౌరవాన్ని, ఆత్మ విశ్వాసాన్ని, సమాజంలో హోదాని అందిస్తుంది. వీటితోపాటు భూమి అంటే అధికారం' అని చెప్పేవారు ఎస్.ఆర్.శంకరన్. అందుకేనేమో పేదల చేతుల్లో ఉన్న అసైన్డ్ భూములు చేజారిపోకుండా, ఒకవేళ పోయినా తిరిగి ఆ పేదలకు చెందేలా 9/77 అసైన్డ్ చట్టాన్ని తెచ్చారు. నాటి పాలకవర్గం దీనిని తొలత తీవ్రంగా వ్యతిరేకించినా పట్టుబట్టి ఈ చట్టాన్ని సాధించారు. ఇంతటి ప్రాధాన్యత కల్గిన అసైన్డ్ చట్టాన్ని మరింత సమర్ధవంతంగా అమలుపరచాల్సింది పోయి నేటి పాలకులు రోజు రోజుకూ నిర్వీర్యం చేస్తున్నారు. ఈ నెల 6వ తేదీన మన రాష్ట్ర మంత్రివర్గం 9/77 చట్టం సెక్షన్ 3ను సవరించి పేదలకిచ్చిన ఇళ్ళ స్థలాలు, ఇళ్లు 10 సంవత్సరాల అనుభవం తరువాత అమ్ముకోవచ్చని తీర్మానించింది. పేదలకిచ్చిన అసైన్డ్ భూములు, ఇళ్ళ స్థలాలు లబ్ధి పొందినవారు, వారి వారసులు తరతరాలుగా అనుభవించాలేగానీ అమ్మకూడదు. ఇతరులు కొనకూడదు. గత తెలుగుదేశం ప్రభుత్వం 20 సంవత్సరాల తరువాత అమ్ముకోవచ్చని సవరిస్తే...ఇప్పటి వైసిపి ప్రభుత్వం పదేళ్ళకు కుదించింది. ఈ చట్టం ఇంత పగడ్బందీగా ఉన్నప్పటికీ పేదలకిచ్చిన భూములను పలుకుబడి కలిగినవారు, సంపన్నులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, చివరకు ప్రభుత్వం కూడా అభివృద్ధి పేరుతో అసైన్డ్ భూములనే బలవంతంగా లాక్కుంటుంది. ఇక అమ్ముకోవచ్చని చట్టమే సవరిస్తే పేదల చేతుల్లో ఉన్న చారెడు భూమి కూడ మిగలదు. స్వాతంత్ర్యానికి ముందు ఆ తరువాత 'దున్నే వానికే భూమి' నినాదంతో దేశ వ్యాపితంగా జరిగిన భూ పోరాటాల వల్ల పాలక వర్గాలకు ఇష్టం ఉన్నా, లేకపోయినా భూసీలింగ్ చట్టం, రక్షిత కౌలుదారీ చట్టాలు, 1/70 చట్టం, 9/77 అసైన్డ్ చట్టాలు సాధించబడ్డాయి. ఈ చట్టాల వల్ల పేదల చేతుల్లోకి కొంతైనా భూమి వచ్చింది. ఆ భూమిని పొందిన దళితులు, బలహీన వర్గాల కుటుంబాలు తమ పిల్లలను చదివించుకుని ఇపుడిప్పుడే సమాజంలో మెల్లమెల్లగా తల ఎత్తుకుని తిరిగే స్థాయికి చేరుకుంటున్నారు. దీనిని కూడా సహించని పాలక వర్గాలు పేదలను భూమి నుండి వేరు చేసి వీరికున్న కొద్దిపాటి చట్టబద్ద హక్కులను కూడా లేకుండా చేస్తున్నాయి. ఇందులో భాగమే మన రాష్ట్ర మంత్రివర్గం చేసిన అసైన్డ్ చట్ట సవరణ. స్వాతంత్ర్యానికి పూర్వం నుండి కమ్యూనిస్టులు చేసిన పోరాటాల వల్ల గాని లేదా ల్యాండ్ సీలింగ్ చట్టం వల్ల భూస్వాముల చేతుల్లో ఉన్న మిగులు భూమిగాని, ప్రభుత్వ బంజర్లు, ఇనాం భూములు మొదలగు 16 రకాల భూములు ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 55 లక్షల ఎకరాలకు పైగా పేదలకు పంపిణీ చేసినట్లు ప్రభుత్వ లెక్కలు తెలియచేస్తున్నాయి. ఈ రూపంలో పేదలు పొందిన భూములను తిరిగి పెత్తందార్లు, పలుకుబడి కలిగినవారు అక్రమంగా దౌర్జన్యంగా ఆక్రమించుకుంటుంటే.... పేదలకు పావలో, పాతికో ఇచ్చి లాగేసుకుంటుంటే... పేదల చేతుల్లో ఉన్న భూములు చేజారిపోకుండా ఉండడానికే నాడు సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా ఉన్న ఎస్.ఆర్ శంకరన్ 9/77 అసైన్డ్ చట్టాన్ని తీసుకు వచ్చారు. ఈ చట్టం ప్రకారం ఎవరైనా పేదలు తమ అవసరాల కోసం భూమిని అమ్మినా లేదా ఇతరులు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నా భూమి కోల్పోయిన పేదలు మా భూమి తిరిగి ఇప్పించమని ప్రభుత్వానికి విన్నవించుకుంటే సెక్షన్ 4 ప్రకారం తిరిగి కోల్పోయిన పేదలకే ఇవ్వాలి. సెక్షన్ 5 ప్రకారం అసైన్డ్ భూములు రిజిష్టర్ చేయకూడదు. అసైన్డ్ భూములు పొందేవారు ప్రభుత్వ ఉద్యోగులై ఉండకూడదు. అసైన్డ్ భూములు పొందాలంటే ప్రభుత్వం ఇచ్చేది, సొంత భూమి కలుపుకొని 5 ఎకరాలు మెట్టగానీ లేదా రెండున్నర ఎకరాలు మాగాణి మించకుండా ఉండాలి. అనర్హులు అసైన్డ్ భూములు కొంటే 6 నెలలు జైలు శిక్ష, రూ.2000 జరిమానా విధించాలని సెక్షన్ 6 చెబుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే అసైన్డ్ భూములకు ఈ చట్టం కవచకుండలం లాంటిది. ఉమ్మడి రాష్ట్రంలో వామపక్షాల ఒత్తిడితో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా 2005లో కోనేరు రంగారావు నాయకత్వంలో ఏడుగురు ఐఎఎస్ అధికారులతో భూకమిటీని వేశారు. ఈ కమిటీ రాష్ట్ర వ్యాపితంగా పర్యటించి భూసమస్య పరిష్కారం కోసం 104 సిఫారసులు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇందులో 90 ఆమోదించింది. 12 తిరస్కరించింది. 2 పెండింగ్‌లో ఉంచింది. ఆమోదించిన 90 సిఫారసులను తక్షణమే అమలు చేయాలని జిల్లా కలక్టర్లకు, సంబంధిత అధికారులకు జీవో నెంబర్ 1049, 1191 విడుదల చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములతో పాటు భూస్వాముల దగ్గర ఉన్న మిగుల భూములు, ప్రభుత్వం దగ్గర ఉన్న పదహారు రకాల భూములు మొత్తం కలుపుకుంటే ఈ రాష్ట్రంలో భూమి లేని ప్రతి కుటుంబానికి ఎకరం భూమి పంచవచ్చని భూకమిటీ చెప్పింది. ఇది అమలు కావాలంటే అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములు తిరిగి పేదలకు ఇప్పించాలి. సాగు నీటి వనరులు వచ్చిన చోట భూమి పున:వర్గీకరణ చేసి భూస్వాముల చేతుల్లో ఉన్న మిగులు భూమిని స్వాధీనం చేసుకోవాలి. దేవాలయ భూములు పేదలకే లీజుకివ్వాలి. కౌలుదారీ చట్టాలను సక్రమంగా అమలు చేయాలి. 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోనేరు రంగారావు భూ కమిటీ 104 సిఫారసులు చేసింది. వీటిని అమలు చేయవలసిన రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం... అసైన్డ్ చట్టం సెక్షన్ 4 సవరించి అసైన్డ్ భూములు ఆక్రమించుకున్నవారు విద్యాలయాలు, పరిశ్రమలు, ఉద్యానవనాలు నిర్మించుకుని ఉంటే వారికే రెగ్యులర్ చేస్తూ చట్టసవరణ చేసి భూకమిటీ సిఫారసులకు ఆదిలోనే తిలోదకాలిచ్చి పేదలకు తీరని అన్యాయం చేసింది. అయినా నేటికీ 90 సిఫారసులు అమలులోనే ఉన్నాయి. కానీ కోనేరు రంగారావు తో పాటు ఆయన సిఫారసులను కూడా కాంగ్రెస్, టిడిపి, వైసిపి ప్రభుత్వాలు కోనేటి లోకి కలిపేశాయి. స్వాతంత్ర్యానంతరం పాలక వర్గాలకు ఇష్టం ఉన్నా లేకపోయినా పేదలకు అనుకూలంగా కొన్ని చట్టాలయినా చేశాయి. 1991 నూతన ఆర్థిక విధానాలు అమలు చేసిన తరవాత పేదలకు వ్యతిరేకంగా రివర్స్ భూసంస్కరణలు మొదలుపెట్టారు. నాడు పేదలకు అనుకూలంగా భూ పంపిణీ కోసం చట్టాలు చేస్తే నేడు పేదల భూములు పెద్దలకు కట్టబెట్టడానికి చట్టాలను అనుకూలంగా మారుస్తున్నారు. ఇప్పటికే అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశారు. నేడు అసైన్డ్ చట్టాన్ని మారుస్తున్నారు. చంద్రబాబు హయాంలో అభివృద్ధి మాటున భూబ్యాంక్ పేరుతో అసైన్‌మెంట్ భూములనే లక్ష్యంగా చేసుకుని 2013 భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కి చట్టబద్ధమైన నష్టపరిహారం పేదలకివ్వకుండా బలవంతంగా భూసేకరణకు పూనుకున్నారు. నాడే చంద్రబాబు ప్రభుత్వం అసైన్డ్ భూములు అనర్హులకు కట్టబెట్టడానికి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళస్థలాలు, ఇళ్ళు 20 సంవత్సరాలు అనుభవం ఉన్న వారు అమ్ముకోవచ్చని పేదలను నమ్మబలికించి చట్టసవరణ చేసింది. దీనివల్ల పేదలు లబ్ధి పొందడం సంగతి పక్కనపెడితే రాష్ట్రంలో అక్రమంగా, దౌర్జన్యంగా పొందిన అనర్హులు తప్పుడు అగ్రిమెంట్‌లు సృష్టించి క్రమబద్ధీకరించుకుని పేదలకు ద్రోహం చేశారు. నేడు వైసిపి ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి 10 సంవత్సరాలు అనుభవం ఉంటే చాలు అమ్ముకోవచ్చని అసైన్డ్ చట్టం సెక్షన్ 3ను సవరిస్తూ మంత్రివర్గం తీర్మానం చేసింది. దీనివల్ల పేదలు లాభపడే దేమోగానీ దీనిమాటున అనర్హులకు మాత్రం రాజమార్గం ఏర్పడనుంది. ఏ ప్రభుత్వాలైనా పేదలకు భూములు ఇచ్చి వాటికి నీటి వనరులు, పరపతి సౌకర్యాలు కల్పించి వారిని దారిద్ర్యం లో నుంచి బయటకి లాగి ఉన్నతమైన స్థితికి తీసుకెళ్ళే ప్రయత్నం చేయాలి. దీనికి విరుద్ధంగా పేదలకిచ్చిన సెంటో, కుంటో భూమిని కూడా అమ్ముకోమని ప్రభుత్వాలే పేదలను బికారులుగా మార్చడం అత్యంత బాధాకరమైన విషయం. రాష్ట్ర వ్యాపితంగా భూముల విలువ పెరిగిన తరువాత రకరకాల అభివృద్ధి పేరుతో అసైన్డ్ భూములనే లక్ష్యంగా చేసుకొని బలవంతంగా లాక్కుంటున్నారు. ఎదిరించినవారిపై దౌర్జన్యం చేస్తూ అక్రమంగా కేసులు బనాయిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రభుత్వాలే భూ మాఫియాగా మారాయి. రాష్ట్రంలో నాగార్జున సాగర్, శ్రీశైలం, తుంగభద్ర, సోమశిల, వంశధార, తోటపల్లి, హంద్రీ నీవా, గండికోట, మొదలగు ప్రాజెక్టులు, రిజర్వాయర్ల కింద లక్షలాది ఎకరాలకు సాగునీటి సౌకర్యం వచ్చింది.

# అమెరికా వ్యూహంలో పావు ఆఫ్ఘనిస్తాన్

ఆఫ్ఘనిస్తాన్ ప్రపంచ రాజకీయాలలో వ్యూహాత్మకంగా ఎంతో కీలక స్థానంలో ఉన్నది. దక్షిణాసియా, మధ్య ఆసియా, పశ్చిమాసియా మధ్యలో ఆఫ్ఘనిస్తాన్ ఉన్నది. అమెరికా విదేశాంగ విధానం పరిశీలిస్తే వ్యూహాత్మకంగా కీలక ప్రాంతాలలో లేక చమురు/ఖనిజ నిక్షేపాలు వున్న ప్రాంతాలలో జోక్యం చేసుకోవటం దాని ఆధిపత్య, సామ్రాజ్యవాద ధోరణిని తెలుపుతుంది. ఇరాక్, లిబియా, సిరియా, ఈజిప్ట మొదలగు దేశాలలో అమెరికా జోక్యం తన సామ్రాజ్యవాద ప్రయోజనాలను కాపాడుకోవటానికే. అమెరికా ఐదు దశాబ్దాల క్రితం వియత్నాంలో ఓటమి చెందిన విధంగా, ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్‌లో అవమానకరమైన రీతిలో ఓటమిపాలైంది. అస్రఫ్ ఘని నేతృత్వం లోని ప్రభుత్వం, సైన్యం కుప్పకూలిన తీరు చూస్తే...అమెరికా, దాని నాటో మిత్రపక్షాలు అక్కడ నెలకొల్పిన ప్రభుత్వం ఎంత డొల్లదో బయటపడింది. బయట శక్తులు వచ్చి బలవంతాన ప్రభుత్వాలను నడపాలనుకుంటే సాధ్యం కాదని ఆఫ్ఘనిస్తాన్ పరిమాణాలు నిరూపించాయి. 'ఆఫ్ఘనిస్తాన్ కోసం సుమారు 75 లక్షల కోట్లు (ట్రిలియన్ డాలర్లు) పైన ఖర్చు చేశార. 3 లక్షల మందితో శక్తివంతమైన సైన్యాన్ని సమకూర్చాం. వారికి అత్యాధునిక ఆయుధాల శిక్షణ ఇచ్చాం. ఎన్నో నాటో దేశాల సైన్యం కంటే ఆఫ్ఘనిస్తాన్ సైన్యం పెద్దది. తాలిబన్లకు లేని వాయుసేనను కూడా సమకూర్చి, నిర్వహణ బాధ్యతను చేపట్టాం. కాని తాలిబన్లపై పోరాడేందుకు ఆఫ్ఘనిస్తాన్ సైన్యం ఇష్టపడలేదు. యుద్ధం చేడానికి ప్రయత్నించకుండానే కుప్పకూలిపోయింది. వారికి అన్నీ సమకూర్చాంగాని, భవిష్యత్తు కోసం పోరాటం చేయాలన్న సంకల్పాన్ని నింపలేకపోయాం' అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించడాన్ని బట్టి అక్కడి ప్రభుత్వం రెండు దశాబ్దాలుగా ప్రజా మద్దతు పొందలేకపోయిందని, ప్రజలలో అమెరికా వ్యతిరేకత ఉన్నదని స్పష్టమైంది.

### ఆఫ్ఘనిస్తాన్ ప్రాధాన్యత

ప్రాచీన చరిత్ర, అపురూప కళా, సంస్కృతులకు నెలవైన ఆఫ్ఘనిస్తాన్ గత శతాబ్ద కాలంగా సంక్షోభాలను ఎదుర్కొంటూనే ఉన్నది. ఆఫ్ఘనిస్తాన్ విస్తీర్ణం 6.52 లక్షల చదరపు కిలోమీటర్లు, జనాభా 3.7 కోట్లు ఉన్నది. జనాభాలో 74 శాతం గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తూ ఉండగా, అక్షరాస్యత 43 శాతం ఉన్నది. తలసరి ఆదాయం, మానవాభివృద్ధి అతి తక్కువగా ఉన్నది. 1990-2001 మధ్య కాలంలో ఆఫ్ఘనిస్తాన్ పరిణామాలలో సుమారు 4 లక్షల మంది మరణించగా, 2001 తరువాత 1,50,000 మంది మరణించారు. ఆఫ్ఘనిస్తాన్ ప్రపంచ రాజకీయాలలో వ్యూహాత్మకంగా ఎంతో కీలక స్థానంలో ఉన్నది. దక్షిణాసియా, మధ్య ఆసియా, పశ్చిమాసియా మధ్యలో ఆఫ్ఘనిస్తాన్ ఉన్నది. అమెరికా విదేశాంగ విధానం పరిశీలిస్తే వ్యూహాత్మకంగా కీలక ప్రాంతాలలో లేక చమురు/ఖనిజ నిక్షేపాలు వున్న ప్రాంతాలలో జోక్యం చేసుకోవటం దాని ఆధిపత్య, సామ్రాజ్యవాద ధోరణిని తెలుపుతుంది. ఇరాక్, లిబియా, సిరియా, ఈజిప్ట మొదలగు దేశాలలో అమెరికా జోక్యం తన సామ్రాజ్యవాద ప్రయోజనాలను కాపాడుకోవటానికే. మధ్య ఆసియా దేశాలైన కజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, తుర్క్‌మెనిస్తాన్, కిర్గిజిస్తాన్, తజికిస్తాన్ దేశాలలో లక్షల కోట్ల విలువ చేసే సహజ వాయు, చమురు నిక్షేపాలు ఉన్నాయి. వాటికి రహదారిగా ఆఫ్ఘనిస్తాన్ ఉపయోగ పడుతుంది. ఆఫ్ఘనిస్తాన్‌లో కూడా బంగారం, రాగి గనులు విస్తారంగా ఉన్నాయి. వీటితో పాటు ఎలక్ట్రిక్ వాహనాలను ఉత్పత్తి చేయటానికి అవసరమైన 'లిథియం' అనే ఖనిజం ఆఫ్ఘనిస్తాన్‌లో విస్తృతంగా ఉన్నది. 2030-2040 నాటికి ప్రపంచంలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెరిగి లిథియంకు విపరీతమైన డిమాండ్ ఏర్పడుతుందని అంచనా వేస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో ఖనిజ సంపద దానికి శాపంగా మారిందని పారిపోయిన అధ్యక్షుడు అస్రఫ్ ఘని ఒక సందర్భంలో వ్యాఖ్యానించాడు.

### ఆఫ్ఘనిస్తాన్ పరిణామాలు

ఆఫ్ఘనిస్తాన్ ప్రాంతంలో మానవ నివాసం ప్రాచీన శిలాయుగం నాటి నుండి ఉన్నది. సింధు నాగరికత ఈ ప్రాంతంలో కూడా వ్యాప్తి చెంది ఉన్నది. ఆధునిక కాలంలో తొలి ఆంగ్లో-ఆఫ్ఘన్ యుద్ధానంతరం కొంత కాలం బ్రిటిష్ ఆధీనంలో ఉన్నది. 1973లో జహీర్‌షా పై తిరుగుబాటు అనంతరం రిపబ్లిక్‌గా మారింది. 1978లో సోవియట్ రష్యా అండతో 'డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ ఆఫ్ఘనిస్తాన్' ఏర్పడింది. ఆ ప్రభుత్వం అందరికి విద్య, వైద్యం, ఉపాధి, గృహ నిర్మాణం వంటి లక్ష్యాలతో పని చేసింది. సోవియట్ అండతో ఏర్పడిన ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అమెరికా మతోన్మాదాన్ని, ఉగ్రవాదాన్ని పెంచి పోషించింది. 'ముజాహిద్దీన్‌లు'' పేరుతో వారిని చేరదీసింది. పాకిస్తాన్ భూభాగం నుండి ముజాహిద్దీన్‌లు కార్యకలాపాలు నిర్వహించేవారు. పాకిస్తాన్ భూభాగంలోనే వారికి శిక్షణ ఇచ్చారు. 1989లో ఆఫ్ఘనిస్తాన్ ముజాహిద్దీన్‌ల వశమైంది. అప్పటి వరకు అధికారంలో ఉన్న నజీబుల్లా ప్రభుత్వం కుప్పకూలింది. 1994లో ముల్లా ఒమర్ నాయకత్వంలో ఆవిర్భవించిన తాలిబన్లు 1996 నాటికి ఆఫ్ఘనిస్తాన్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. అయితే 2001లో అమెరికాలో 'ట్విన్ టవర్స్' పై ఉగ్రవాదుల దాడుల తరువాత, అమెరికా ఆఫ్ఘనిస్తాన్‌పై దాడి చేసింది. అల్ ఖైదా నాయకుడు బిన్‌లాడెన్‌కు తాలిబన్లు మద్దతు ప్రకటించడం అమెరికాకు ఆగ్రహాన్ని తెప్పించింది. అమెరికాతో పాటు నాటో సైన్యం ఆఫ్ఘనిస్తాన్‌లో తిష్టవేశాయి. 2003లో ఆఫ్ఘనిస్తాన్‌తో నూతన రాజ్యాంగాన్ని ప్రకటించి, ఎన్నికలు జరపగా హమీద్ కర్జారు అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. 2014లో జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడిగా ఎన్నికైన అస్రఫ్ ఘని..గతవారం తాలిబన్ల తిరుగుబాటు తరువాత విదేశాలకు వెళ్లిపోయాడు.

### తాలిబన్లు-అమెరికా సృష్టి

ముల్లా ఒమర్ 1994లో కాందహార్‌లో తాలిబన్ సంస్థను స్థాపించాడు. తాలిబన్ అంటే విద్యార్థి అని అర్థం. ఉత్తర పాకిస్తాన్‌లో నిర్వహించిన క్యాంప్‌లలో వీరికి శిక్షణ ఇచ్చేవారు. అమెరికా మద్దతుతో పాకిస్తాన్ అండదండలతో తాలిబన్లు ఆఫ్ఘనిస్తాన్ లోని ముజాహిద్దీన్‌లను ఓడించి 1998 నాటికి చాలా వరకు దేశాన్ని తమ ఏలుబడి లోకి తెచ్చుకున్నారు. చిరకాలం పాటు యుద్ధ సంక్షోభం వల్ల నానా అగచాట్లు పడిన ఆఫ్ఘన్ ప్రజలకు అది గొప్ప ఊరట అనిపించి తాలిబన్లను సమర్థించారు.

తాలిబన్లు అధికారం లోకి వచ్చిన తరువాత ఇస్లామిక్ పాలన పేరిట కఠిన షరియా చట్టాన్ని అమలు చేశారు. బాలికలు పాఠశాలలకు వెళ్లటాన్ని నిషేధించారు. మహిళలు స్వేచ్ఛ కోల్పోయారు. సాంస్కృతికంగా అనేక ఆంక్షలు విధించారు. సంగీతం, టీవి, సినిమాలను నిషేధించారు. 2001లో బామియన్ బుద్ధ విగ్రహాలను ఫిరంగులతో పేల్చివేశారు. తాలిబన్లు పాకిస్థాన్ లోను అస్థిరత సృష్టించారు. బిన్ లాడెన్ ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదాతో అనుబంధం కలిగి ఉండేవారు. 2001లో అధికారం కోల్పోయినప్పటికి, ఆఫ్ఘనిస్తాన్ గ్రామీణ ప్రాంతాలలో తమ కార్యకలాపాలు కొనసాగిస్తూ, ఇప్పుడు 2021లో అధికారాన్ని తిరిగి కైవసం చేసుకున్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తమ దేశంలో 2030 నాటికి 50 శాతం వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తామని విధాన ప్రకటన చేశాడు. ఎలక్ట్రిక్ వాహనాలకు అవసరమైన 'లిథియం' ఖనిజం ఆఫ్ఘనిస్తాన్‌లో పుష్కలంగా ఉన్నది. జోబైడన్ రహస్యంగా తాలిబన్లతో ఒప్పందం కుదుర్చుకొని, అమెరికా సైన్యాన్ని ఆఫ్ఘనిస్తాన్ నుండి ఉపసంహరించుకున్నాడని కొంతమంది అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. అమెరికాకు తాలిబన్లకు ఉన్న సంబంధాల దృష్ట్యా అది నిజం కావచ్చు.

### ఆఫ్ఘనిస్తాన్ పరిణామాలు - ఇండియా

ఆఫ్ఘనిస్తాన్‌తో భారత దేశానికి ప్రాచీన కాలం నుండి సంబంధ, బాంధవ్యాలు, సాంస్కృతిక అనుబంధం ఉన్నది.




ఆఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ అండతో ఏర్పడిన ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దక్షిణాసియా దేశం ఇండియా. తాలిబన్ల పాలనా కాలంలో కాందహార్ విమాన హైజాక్ సంఘటన వలన రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. 2001 తరువాత ఏర్పడిన ప్రభుత్వాలకు భారత్ అండగా నిలిచింది. ఆఫ్ఘనిస్తాన్ పునర్‌నిర్మాణానికి 3 వందల కోట్ల డాలర్లు వెచ్చించింది. 2011లో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కింద ఆఫ్ఘనిస్తాన్‌లో మౌలిక వసతులు, విద్యా, సాంకేతిక సాయం, పెట్టుబడులు పోత్సహించడం మొదలగునవన్నీ చేపట్టింది. భారత విదేశాంగ విధానం అమెరికాకు అనుకూలంగా మారటంతో, భారతదేశం కూడా వ్యూహాత్మక భాగస్వామిగా మారింది. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం వంద కోట్ల డాలర్లకు చేరింది. ఆఫ్ఘనిస్తాన్ విషయంలో భారత ప్రభుత్వం గుడ్డిగా అమెరికాను అనుసరించటంతో, ప్రస్తుత పరిణామాలలో ఈ ప్రాంతంలో భారతదేశం ఏకాకిగా మారింది. శాంతియుత, సుస్థిర వాతావరణంలో ఆఫ్ఘనిస్తాన్ ప్రజలు జీవించేలా చూడటానికి ప్రధాన ప్రాంతీయ శక్తులతో భారతదేశం కృషి చేయాలి. ఆఫ్ఘనిస్తాన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను సురక్షితంగా తరలించటానికి భారత ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

### ఆఫ్ఘనిస్తాన్‌లో ఏం జరగాలి ?

ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్లు విజయం సాధించారు. చైనా, రష్యా, ఇరాన్, పాకిస్తాన్ మొదలైన దేశాలన్ని తాలిబన్ల నాయకత్వంలో ఏర్పడబోయే ప్రభుత్వానికి గుర్తింపు ప్రకటించాయి. తాలిబన్ల పాలనలో సిరాజుద్దీన్ హక్కనీ, హైబతుల్లా అఖుంజాదీ, ముల్లా అబ్దుల్ ఘనీ బరాదర్, ముల్లా యాకూబ్ ప్రముఖ పాత్ర వహించబోతున్నారు. తొలి పత్రికా సమావేశంలో మహిళలతో సహా అందరి హక్కులు గౌరవిస్తామని ప్రకటించారు. కొత్త ప్రభుత్వం మహిళల హక్కులు గౌరవించడం, మైనారిటీ జాతుల, గిరిజన తెగల హక్కులు గౌరవించడం, ప్రాంతీయ దేశాలతో సత్సంబంధాలు నెలకొల్పడం, ఖనిజ సంపదను దేశాభివృద్ధికి ఉపయోగించడం, అల్‌ఖైదా వంటి ఉగ్రవాద సంస్థలను దూరంగా పెట్టడం వంటి చర్యలు చేపట్టడంతో పాటు నాలుగు దశాబ్దాలుగా యుద్ధాలతో నలిగిపోతున్న ఆఫ్ఘనిస్తాన్ ప్రజలకు సుస్థిర శాంతి, అభివృద్ధి కోసం చర్యలు చేపడితే బాగుంటుంది. ఐక్యరాజ్య సమితి భద్రతామండలి కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.



## స్కూటీ పై నుండి పడిన వ్యక్తికి బలమైన గాయం

రెడ్డిపాలెం (పిట్టలవాని పాలెం)ప్రజాపాలన :స్కూటీ పై నుండి ఓ వ్యక్తి పడి తలకు బలమైన గాయమైన సంఘటన పిట్టలవాని పాలెం మండల పరిధిలోని రెడ్డిపాలెం వద్ద ఈ నెల 24 న చోటు చేసుకుంది. చందోలు ఎస్ఐ ఎం. శివయ్య కథనం ప్రకారం ఈ నెల 24 న సాయంత్రం సుమారు 3:30 గంటల సమయంలో రెడ్డిపాలెం దగ్గర్లో స్కూటీ పై వెళుతున్న వ్యక్తి ప్రమాదవశాత్తు కింద పడడంతో తలకు బలమైన గాయంమై తీవ్ర రక్తస్రావంతో పడి ఉండడంతో స్థానికులు హుటాహుటిన ఆ వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా పొన్నూరు ఆసుప్రతికి తరలించిగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నట్లు ఎస్ఐ చెప్పారు. ఈ సంఘటన పై ఎలాంటి కేసు నమోదు చేయలేదని, ఆ వ్యక్తి వివరాలు తెలిసిన వారు చందోలు ఎస్ఐ సెల్ : 9440900871 కు తెలియజేయాలని ఎస్ఐ శివయ్య గురువారం తెలిపారు.

## మధర్ థెరిస్సాకు ఘన నివాళులు



కావలి ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: మధర్ థెరిస్సా 111 వ జయంతి వేడుకలను హ్యాపీ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు గని బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఏరియా వైద్యశాలలో ఉన్న మధర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మస్తాన్ బాషా దాతృత్వంతో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సూపరడెంట్ మండవ వేమకటేశ్వర్లు ,డాక్టర్లు సుబ్బారెడ్డి ,కర్నాటి రోహిత్ , రమ్య గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాషా ,మాలకొండా రెడ్డి టి.సి.మాల్యాద్రి ,విజయ్ ,నాగరాజు ,మాధవ్ ,అనిల్ ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాల వయస్సు వారికి వ్యాక్సినేషన్ కార్యక్రమం



పొన్నూరు, ఆగస్టు26 ప్రజా పాలన ప్రతినిధి : మండల పరిధి మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో బుధవారం 18 సంవత్సరాలు ఉన్న వారికి కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. డాక్టర్ కనపర్తి ఝాన్సీరాణి, సిబ్బంది వైద్యశాలలో వ్యాక్సినేషన్ వేశారు. పీహెచ్సీ పరిధిలో 18 ఏళ్లు దాటిన వారు తప్పనిసరిగా వ్యాక్సినేషన్ వేయించుకోవాలని డాక్టర్ కె. ఝాన్సీ రాణి కోరారు.

## రామన్నపేట సచివాలయంలో ఆకస్మిక తనిఖీ



వేటపాలెం, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని రామన్నపేట 1వ సచివాలయంలో చీరాల నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఆవుల చంద్రశేఖర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలపై ప్రజల నుండి ఎన్ని అర్జీలు వచ్చాయి, వాటిలో ఎన్ని పరిష్కరించారని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చే వినతులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలన్నారు. ఏఎన్ఎంలు ఫీవర్ సర్వేను అశావర్కర్ ల సహాయంతో ప్రతి వారం వంద శాతం పూర్తి చేయాలన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం వహిస్తే కఠినచర్యలు ఉంటాయన్నారు. అనంతరం సచివాలయంలో ప్రదర్శనకు ఉంచిన వివిధ పథకాలను గూర్చి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె నేతాజీ,పంచాయతి కార్యదర్శి బెల్లంకొండ ప్రసాద్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విశ్వమాతకు 111వ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న హెల్ప్ ది హెల్ప్లస్ స్వచ్ఛంద సంస్థ



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: చిట్టినగర్ కేఎల్ రావు పార్క్ రోడ్ విశ్వమాత సెయింట్ మదర్ తెరిసా 111వ జయంతి సందర్భంగా హెల్ప్ ది హెల్ప్లస్ స్వచ్ఛంద సంస్థ వారు కే ఎల్ రావు నగర్ రోడ్డు లో మదర్ తెరిసా జయంతి సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జెల్లీ విల్సన్ బి సి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మరియు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ వర్కింగ్ కన్వీనర్ నమ్మి అప్పారావు. కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) వై ఎస్ ఆర్ సి పి కార్పొరేటర్ గోదావరి గంగ లాయర్ కర్ణాట శంకర్ హెల్ప్ ది హెల్ప్లస్ రాధాకృష్ణ సతీమణి అన్నపూర్ణ మరియు పలువురు ఎస్సీ ఎస్టీ బిసి నాయకులు పాల్గొని పేదలకు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.

# విజయవాడ శేష సాయి ఫంక్షన్ హాల్ నందు ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి ఆషాబేగం ఖాజావలి ప్రమాణ స్వీకార మహోత్సవం







గుంటూరు, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన మైనార్టీల మరియు మసీదుల సమస్యలు పరిష్కారం కోసం ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు నా వద్దకు ఎన్నో సార్లు వచ్చారు. పట్టువదలని విక్రమార్కుడులా సమస్య పరిష్కారం అయ్యేవరకు వదలరు. ఇటువంటి నాయకుడు మీకు దొరకటం మీ అదృష్టం.

అంజాద్ బాషా , మైనార్టీ సంక్షేమ శాఖామాత్యులు.

పార్టీ కోసం కష్ట పడ్డ ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని నాడు జగన్మోహన్ రెడ్డి గారు హామీ ఇచ్చారు. నేడు ఇచ్చిన మాట ప్రకారం పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన ఖాజావలి గారికి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి మైనార్టీల అభివృద్ధికి కంకణం కట్టుకున్నారు. నాడు రాజశేఖరరెడ్డి హయాంలో కాంగ్రెస్ కు మరియు నేడు జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వం లో వైస్సార్సీపీ కు ముస్లిం మైనార్టీలు వెన్నెముకలా అండగా నిలబడ్డారు. మున్ముందు కూడా ఇదే విధంగా ఆశిషులు అందిస్తారని ఆశిస్తున్నాను.

– డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,శాసనసభ్యులు, నరసరావుపేట

ఇంత గొప్ప ఆలోచనతో అన్ని వర్గాల వారికి కార్పొరేషన్ లు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు. షేక్ ఆశా బేగం ఖాజావలి గారికి షేక్ వర్గానికి సేవ చేసే మహత్తర అవకాశం సద్వినియోగం చేసుకోవాలని, మంత్రి వర్యులు అంజాద్ బాషా గారితో సమన్వయం చేసుకుని ముస్లింల అభివృద్ధి కి కృషి చేయాలి.

–శ్రీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ,పార్లమెంట్ సభ్యులు, నరసరావుపేట.

జగన్మోహన్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి కాదు చేతల ముఖ్యమంత్రి అని నిరూపించుకున్నారు. 135 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక నూతన అధ్యాయానికి తెరలేపారు. ఆషా బేగం ఖాజావలిగారు తమ బాధ్యతలు మంచిగా నిర్వర్తించి గుర్తింపు తెచ్చుకుంటారని ఆశిస్తున్నాను. లి

–శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు ,రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మాత్యులు.

నాడు రాజశేఖర్ రెడ్డి మైనార్టీ ల అభ్యున్నతికి 4% రిజర్వేషన్లు కల్పించి మీ మనసులు దోచుకున్నారు. అదే విదంగా నేడు మీ కొరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కార్పొరేషన్ ఏర్పాటు చేసి మీ అభివృద్ధికి పాటుపడుతున్నారు.

–శ్రీ లేళ్ల అప్పిరెడ్డి , ఎమ్మెల్సీ మరియు వైస్సార్సీపీ కేంద్ర కార్యాలయ ప్రధాన కార్యదర్శి

రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల ప్రకటించిన 135 కార్పొరేషన్ చైర్మన్ లలో భాగంగా నరసరావుపేట నియోజకవర్గంలో శ్రీమతి షేక్ ఆశా బేగం ఖాజావలి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీసులతో షేక్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా నేడు విజయవాడ లోని శేష సాయి ఫంక్షన్ హాల్ నందు ప్రమాణ స్వీకార మహోత్సవం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే లు,ఎమ్మెల్సీ లు,మంత్రులు మరియు నరసరావుపేట నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు, ప్రజలు,ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల వినతిని సీఎం జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్తా: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 26 : విశాఖపట్నం గాజువాక జర్నలిస్టుల వినతిని సీఎం జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. గురువారం విశాఖపట్నం గాజువాక జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోయిలాడ పరశురాం, కాకి రాము, పితాని ప్రసాద్, గుత్తా మూలా గిరిబాబు, పిజ్జా మనోజ్, బాలు, శిరీష, రత్నం, శారద, కుమార్, విజయ్, జాన్ వరబాబు, శంకర్, జగన్నాథం, సునీల్, వసంత్, దాసు, రవి, సురేష్, మూర్తి, జగన్ తదితరులు మంత్రి కొడాలి నానికి వినతి పత్రాన్ని పంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్ట్ సమస్యలపై విశాఖపట్నం గాజువాకలో గత కొద్ది రోజులుగా రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో దిన, వార, పక్ష, మాస పత్రికల్లో పనిచేస్తున్న అర్హత కల్గిన జర్నలిస్టు అందరికీ అక్రిడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. చిన్న పత్రికలకు జీఎస్టీ నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. జర్నలిస్టు అందరికీ ఇళ్ళస్థలాలను మంజూరు చేయాలని, ఆరోగ్య బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలన్నారు. 60 ఏళ్ళ వయస్సు పైబడిన జర్నలిస్టు రూ. 10 వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. స్థానిక పత్రికలకు కూడా ప్రకటనలు ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. చిన్న పత్రికలకు న్యూస్ ప్రింట్ ను రాయితీపై ఇవ్వాలని, జర్నలిస్ట్ లకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలన్నారు. కోవిడ్ తో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్ట్ కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలన్నారు. జర్నలిస్ట్ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని వారు కోరారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా గాజువాకలో జర్నలిస్టు చేస్తున్న రిలే దీక్షల విషయాన్ని సీఎం జగన్మోహనరెడ్డికి వివరిస్తానని చెప్పారు.

## పారదర్శకంగా కానిస్టేబుల్ బదిలీలు జిల్లా ఎస్పీ



ఒంగోలు ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: సిబ్బంది సంక్షేమమే ధ్యేయంగా గ్రీవెన్స్ డే ను, నిర్వహిస్తూ దీర్ఘకాలికం గా పెండింగ్లో ఉన్న సిబ్బంది బదిలీల పై త్వరితగతిన స్పందించి పారదర్శక కౌన్సిలింగ్ నిర్వహించిన జిల్లా, ఎస్పీ మలిక గర్గ్, తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి, ప్రత్యేకం గా పోలీస్ సిబ్బంది యొక్క సంక్షేమం పై దృష్టి పెట్టారు. కోవిడ్ నియమ నిబంధనలు పాటిస్తూ జిల్లా లో గురువారం పారదర్శకం గా కానిస్టేబుళ్ల బదిలీలు నిర్వహించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం లో కానిస్టేబుళ్ల బదిలీల కోసం ఎస్పీ కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఒకే చోట ఐదేళ్లు పూర్తి చేసుకున్నపోలీస్ కానిస్టేబుల్ సిబ్బంది కి కౌన్సిలింగ్ నిర్వహించారు. 275 మంది కానిస్టేబుళ్లను ప్రకాశంజిల్లా ఎస్పీ బదిలీలు చేశారు. సీనియార్టీ ఆధారం గా వరుసగా ఒక్కొక్కరిని పిలిచి వారి సొంత ప్రదేశాలు కాకుండా మరియు సర్కిల్ పరిధి లో పదిసంవత్సరాలు పనిచేసిన పోలీస్ స్టేషన్ ల లో కాకుండా మిగిలిన పోలీస్ స్టేషన్ లలో ఉన్న ఖాళీల ఆధారం గా ప్రత్యక్షం గా ఖాళీలను స్క్రీన్ పై చూపి వాటి లో వారు కోరుకున్న చోటికి బదిలీ చేశారు. గతంలో ఎన్నడూలేనివిధంగా సాంకేతికత ఉపయోగించి కౌన్సిలింగ్ ప్రారంభాని కి ముందు ప్రతి ఒక్క సిబ్బంది కి వారి సర్వీస్ వివరాలు తెలియజేసి, జరగబోయే కౌన్సిలింగ్ గురించి వివరించడం జరిగింది. కౌన్సిలింగ్ జరిగే సమయం లో సిబ్బంది కి ఎదురుగా ఒక వైపు పోలీస్ స్టేషన్ లో ఉన్న ఖాళీల వివరాలు, రెండోవైపు స్క్రీన్ పై అతని సర్వీస్ వివరాలు ఎప్పటికప్పుడు వారు కోరుకున్న పోస్టింగ్ స్క్రీన్ పై డిస్ప్లే అయ్యే విధంగా ఏర్పాటు చేయడమైనది. అందుబాటు లో లేని సిబ్బంది కివాట్సాప్ వీడియో కాల్ ద్వారా ఎస్పీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్ ద్వారా కానిస్టేబుళ్ల బదిలీ లో భాగంగా వారి యొక్క బదిలీ ఉత్తర్వులను కౌన్సెలింగ్ సమయంలోనే వారికి డి.ఒ కాపీ ని ఇవ్వటం జరిగింది. ఈ విధానం పై సిబ్బంది అందరూ కూడా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా అడిషనల్ ఎస్పీ , బి. రవి చంద్ర , డి.ఎస్. బి, డి.ఎస్.పి, బి.మరియాదాసు , ఏవో , యం.సులోచన , ఎస్ బి, –1 ఇన్స్పెక్టర్ కె.వి, రాఘవేంద్ర , పోలీస్ క్లినిక్ డాక్టర్ యం.భానుమతి , ఆర్ ఐ లు, ఐటి కోర్ సిబ్బంది, డిపిఓ సిబ్బంది మరియు తదితరులు పాల్గొనారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పొన్నూరు, ఆగస్టు26 ప్రజా పాలన ప్రతినిధి :జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ గురువారం పొన్నూరు మండలం లో పర్యటించి దండమూడి, బ్రాహ్మణ కోడూరు గ్రామాలలోని సచివాలయాలను తనిఖీ చేశారు. సచివాలయ పనితీరు గురించి ఆరా తీశారు. ప్రజలకు వివిధ సేవలు అందుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన మరిన్ని ప్రజా సేవలు అందించాలని సిబ్బందికి ఆయన సూచించారు. గ్రామ సచివాలయం లో ప్రతి రోజు స్పందన కార్యక్రమం జరుగుతుందని ప్రజలు దానిని వినియోగించుకోవాలని కోరారు. అలానే సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. తెనాలి డివిజన్లో 50 వేల ప్రజా సేవలు అందించిన సందర్భంగా పొన్నూరు మండలం ఎంపీడీవో అత్తోట దీప్తిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మనాభుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆధార్ ఈకేవైసీకి కార్డుదారులు తీవ్ర అవస్థలు




పిట్టలవానిపాలెం(ప్రజాపాలన): రేషన్‌కార్డులోని సభ్యులందరూ ఆధార్ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్న ప్రభుత్వ ఆదేశాలతో కార్డుదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండలంలోని చందోలు పోస్ట్ ఆఫీస్ వద్ద వేకువజాము నుంచే కుటుంబసభ్యులతో సహా బారులు తీరుతున్నారు. రోజూ వందల సంఖ్యలో కార్డుదారులు రావడంతో ఆధార్ కేంద్రాలు కిటకిటలాడుతున్నాయి. ప్రస్తుతం కరోనా వైరస్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ఆధార్ కేంద్రం వద్ద కార్డుదారులు ఎలాంటి భౌతికదూరం పాటించకపోవడం గమనార్హం. ఈ నెల అఖరిలోపు ఆధార్ ఈకేవైసీ చేయించుకోవాలని అధికారులు చెబుతుండటంతో అందరూ పరుగులు తీస్తున్నారు. కార్డులోని సభ్యులు ఈకేవైసీ చేయించుకోని పక్షంలో వచ్చే నెల నుంచి రేషన్ రాదని, అలాగే ప్రభుత్వం విద్యార్థులకు అందించే వివిధ పథకాలకు అనర్హులుగా గుర్తిస్తారని ప్రచారం జరుగుతుండటంతో వందలాది మంది రేషన్ కార్డుదారులు అవస్థలు పడుతున్నారు. ఉదయం నుంచి ఆధార్ కేంద్రం దగ్గర బారులు తీరుతున్నారు. అయితే క్యూ లైన్ లో నిలిచి ఉన్న కొద్ది మందికి మాత్రమే టోకెన్లు అందుతుండటంతో మిగిలిన వారు నిరాశతో తిరిగి వెళుతున్నారు. మండలంలో మరిన్ని ఆధార్ సెంటర్‌లు ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలని కార్డుదారులు అధికారులను కోరుతున్నారు.

## కోడూరు ప్రభుత్వ వైద్యులపై జిల్లా కలెక్టర్ నివాస్ సీరియస్



కోడూరు ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: నిత్యం వందల మంది రోగులు వచ్చే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరుగుదొడ్లు సరిగ్గా ఉంచడం తెలియదా అంటూ జిల్లా కలెక్టర్ నివాస్ కోడూరు పి హెచ్ సి వైద్య అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రిని నాడు–నేడు పథకం కింద అభివృద్ధి చేసిన, మరుగుదొడ్లను పట్టించుకోకుండా వాటికి కనీస మరమ్మతులు చేయకపోవడం ఎంటని వైద్యం కోసం వచ్చే రోగుల పరిస్థితి ఎంటని అని నిలదీశారు. ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు లేకపోవటంతో పేద ప్రజలకు మీరందించే శేవలు ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసి వసతులు కల్పిస్తూ ఉంటే ప్రసవాల సంఖ్య ఎందుకు పెరగడం లేదని ప్రశ్నించారు. సెప్టెంబర్ నెలలో పీహెచ్సీ పరిధిలో 40 మంది గర్భిణీలు ప్రసవడం జరుగుతుందని రిజిస్టర్ లో చూసిన కలెక్టర్, ఆ ప్రసవాల్లో కనీసం 10 కేసులైనా కోడూరు ఆస్పత్రిలోనే జరిగేలా చూడాలని ఆదేశించారు. రెండు నెలల్లో మళ్లీ ఆసుపత్రి తనిఖీ చేస్తానని ఇలోగా వసతులు వైద్య శేవలు మెరుగు పరచాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ డి ఓ ఖాజావలి. స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు. దివి మార్కెట్ యాడ్ చైర్మెన్ కడవకొల్లు నరిసింహారవు. పాల్గొన్నారు.

## కలెక్టర్ కు మదర్ తెరిసా జ్ఞాపిక అందించిన జర్నలిస్టులు



కోడూరు, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: కోడూరు మండలంలో ఆకస్మిక పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ నివాస్ కి సేవ మూర్తి మదర్ తెరిసా జయంతి సందర్భంగా కోడూరు మండలం పాత్రికేయులు ఆత్మీయత జ్ఞాపికను గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, దివి మార్కెట్ యాడ్ కమిటీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, ఆర్డీవో ఖాజావలి ఉన్నారు. కోడూరు మండలం పాత్రికేయులు ప్రజాశక్తి రిపోర్టర్ జొన్న రవిశంకర్, ఆంధ్రప్రభ రిపోర్టర్ కొండవీటి సురేష్, మహిత రిపోర్టర్ కేశవకుమార్, ఎన్ టీవీ రిపోర్టర్ కోట సుబ్బారావు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ స్థాయి నుండి విద్యార్థుల సమగ్ర వికాసమే ప్రభుత్వ లక్ష్యం

గుడివాడ నియోజకవర్గానికి రూ. 14.85 కోట్ల నిధులు

మన బడి నాడు - నేడు ద్వారా మౌలిక సదుపాయాల కల్పన

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని







గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 26: ఫౌండేషన్ స్థాయి నుండి విద్యార్థుల సమగ్ర వికాసమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. గురువారం కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలో మన బడి నాడు - నేడు కార్యక్రమం అమలు తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ మన బడి నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా గుడివాడ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల ఆధునీకీకరణకు రూ.14.85 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. ఈ నిధులతో మొదటి విడత ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, మంచినీటి సరఫరా, మేజర్, మైనర్ రిపేర్లు, పూర్తిస్థాయి విద్యుద్దీకరణ, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్ల ఏర్పాటు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఫర్నీచర్, గ్రీన్ చాక్ బోర్డులు, పాఠశాల మొత్తం పెయింటింగ్, ఇంగ్లీష్ ల్యాబ్, వంట గది, ప్రహరీగోడ తదితరాలను నిర్మించామన్నారు. రెండవ దశ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఇదిలా ఉండగా పిల్లల సమగ్ర వికాసానికి బోధనలో అనేక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి 2020-21 విద్యా సంవత్సరం నుండి నాంది పలుకుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంస్కృతిని తెలిపేలా పాఠ్యపుస్తకాల రూపకల్పన జరగనుందని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో పుస్తకాల ముద్రణను ప్రభుత్వం చేపట్టనుందని చెప్పారు. నూతన విద్యా విధానంలో ఆరు రకాల స్కూళ్ళు రానున్నాయని వివరించారు. ప్రభుత్వం విద్యాశాఖలో ప్రారంభించిన జగనన్న అమ్మ ఒడి, మన బడి నాడు - నేడు, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద వంటి కార్యక్రమాల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. విద్యార్థుల సమగ్ర నైపుణ్యం, పఠనా సామర్థ్యంలో అతి తక్కువ నైపుణ్యాలు ఉన్నట్టుగా 2017 లో నేషనల్ అచీవ్ మెంట్ సర్వే తేల్చిందని, దీంతో 2019 లో ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీ విద్యారంగంలో కనిష్ఠంగా ఉన్న ప్రమాణాలు, విద్యార్థుల్లో తగ్గిపోతున్న అభ్యాస ఫలితాలపై అధ్యయనం చేయడంతో పాటు వాటిని పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నివేదికను సమర్పించిందన్నారు. అలాగే బడి మానేసిన పిల్లలను తగ్గించడానికి సరైన ప్రణాళికలను కూడా ప్రభుత్వం రూపొందించిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విద్యా విధానంపై గత రెండేళ్ళుగా ఉద్యోగ సంఘాలు, మేధావులు, విద్యారంగ ప్రముఖులు, ఇతర భాగస్వామ్య పక్షాలతో పలు దఫాలుగా చర్చలు జరిపామన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల విద్యా కమిటీల ప్రతినిధులతో నేరుగా సమావేశమై జాతీయ విద్యా విధానంపై సమగ్రమైన అవగాహన కల్గించే ప్రయత్నం చేశామన్నారు. విద్యార్థులకు మెరుగైన అవకాశాలు లభించాలంటే జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పోటీ పడాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. దీంతో ప్రస్తుతం అమల్లో ఉన్న సిలబస్ తో పాటు పరీక్షా విధానాన్ని కూడా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి కొడాలి నాని చెప్పారు.

# ఒంగోలు మండలం మల్లేశ్వరపురం గ్రామలో భూముల రీ సర్వే ను పరిశీలించిన మంత్రి బాలినేని, ఉప ముఖ్యమంత్రి. ధర్మాన కృష్ణదాసు, జిల్లా కలెక్టర్

ఒంగోలు ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రం లో వై.ఎస్.ఆర్.సమగ్ర భూ సర్వే చేపట్టి భూ సమస్యలు పరిష్కరించడాని కి ముఖ్యమంత్రి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణ దాసు వెల్లడించారు. గురువారం ఒంగోలు మండలంలో ని మల్లీశ్వర పురం గ్రామం లో మీ భూమి మా హామీ, సమగ్ర సర్వే గ్రౌండ్ వ్యాలిడేషన్ కార్యక్రమం లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రెవెన్యూ శాఖ మంత్రి , ధర్మాన కృష దాసు రాష్ట్ర విద్యుత్. అటవీశాఖ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణ దాసు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనివిధంగా భూ సమస్యలు పరిష్కరించడాని కి వెయ్యి కోట్ల రూపాయల తో ఆధునిక సాంకేతి క పరిజ్ఞానం తో భూముల కు సంబంధించిన రీ సర్వే పనులు చేపట్టారు. రాష్ట్రం లో ఎప్పుడో వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ ప్రభుత్వం భూ సర్వే చేయడం జరిగిందని, మంత్రి చెప్పారు. భూముల కు సంబంధించిన కొలతలు, భూముల రికార్డులు సక్రమం గా లేనందు వల్ల భూ సమస్యలు ఎక్కువ గా వస్తున్నాయి. రాష్ట్రం లో 2022 అక్టోబరు నాటికి భూములకు సంబంధించి రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయడాని కి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. రాష్ట్రం లో భూముల కు సంబంధించి స్వచ్ఛమైన రెవెన్యూ రికార్డులు తయారు చేయడానికి అధికారులు కృషి చేయాలని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర విద్యుత్, అటవీశాఖ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో భూ తగాదాలను పరిష్కరించడాని కి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చర్యలు తీసుకున్నారు. భూముల రీ సర్వే పైలట్ ప్రాజెక్టు క్రింద ఒంగోలు నియోజకవర్గ పరిధిలో ని మల్లీశ్వరపురములో చే పట్టినందు కు చాల సంతోషం గా ఉందన్నారు. భూ సర్వే చేయడాని కి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ని అన్ని గ్రామాల్లో రీ సర్వే



చేపట్టాలని బాలినేని చెప్పారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ భూ సమస్యల పరిష్కారాని,వై.ఎస్.ఆర్ సమగ్ర సర్వే చేపట్టడాని కి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో వ్యవసాయ భూములు, పట్టణాల్లో హ్యాబిటేషనల్లో భూ సర్వే చేపట్టడాని కి చర్యలు తీసుకోవడం జరిగింది. భూముల రీ సర్వే కి అధికారులు క్వాలిటీ వర్క్ చేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భం గా మల్లీశ్వర పురం గ్రామం లో భూముల హద్దు రాళ్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ రెవిన్యూ మరియు రైతు భరోసా జె.వి. మురళి, ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి, ప్రభాకర్ రెడ్డి, తహసీల్దార్ నహీమ్ అహమ్మద్. సర్వే శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఉచిత దర్శనాలను అనుమతించాలి



విశాఖపట్నం,ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: తిరుమలలోని శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం ఉచిత దర్శనాలను అనుమతించాలని టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి విశాఖ పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర స్వామి సూచించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రిషికేష్‌లో చాతుర్మాస్య దీక్షలో ఉన్న స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్రలను టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్‌కు స్వరూపానందేంద్ర పలు సూచనలు చేశారు. తిరుమలలో ఉచిత దర్శనాలను అనుమతించాలన్నారు. హిందూ ధర్మ ప్రచారాన్ని నూతన పంథాలో చేపట్టాలన్నారు. ఉన్నత ఆలోచనలతో పనిచేసే అధికారులను ఆలయాలకు ఈవోలుగా నియమించాలని సూచించారు. ఖాళీగా ఉన్న వేదపారాయణదారుల పోస్టులను టీటీడీ భర్తీ చేయాలన్నారు. పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు సైతం టీటీడీ కృషి చెయ్యాలని టీటీడీకి స్వరూపానందేంద్ర సూచించారు.

## అఖిల ప్రియ రాష్ట్రంలో ఎక్కడా..?



కర్నూలు: ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: నిధులు ఇవ్వడం లేదని ఆళ్లగడ్డ మున్సిపాలిటీ ఛైర్మెన్‌ను, కమీషనర్‌ను కౌన్సిలర్లే నిలదీశారని మాజీమంత్రి భూమా అఖిల ప్రియ అన్నారు. ఆళ్లగడ్డలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా ఒక్క అభివృద్ధి కార్యక్రమం జరగడం లేదన్నారు. ఆళ్లగడ్డ అభివృద్ధి పనుల విషయంపై ఎమ్మెల్యే బిజేంద్రనాథ్ రెడ్డి అధికారులతో ఏనాడు మీటింగ్ పెట్టి చర్చించలేదని చెప్పారు. ఆళ్లగడ్డలో వెయ్యి మంది లబ్దిదారలకు టిడ్కో ఇళ్లు రద్దు చేశారని పేర్కొన్నారు. డిపాజిట్ చేసిన డబ్బులు కూడా వెనక్కు ఇవ్వలేదన్నారు. ఆళ్లగడ్డ అభివృద్ధిపై రానున్న రోజుల్లో ప్రజలే వైసీపీ నాయకుల చొక్కా పట్టుకుని ప్రశ్నించనున్నారని వ్యాఖ్యానించారు.






## కలెక్టర్ నివాస్.. కోడూరు పర్యటనలో రెవెన్యూ అధికారులకు చురకలు

కోడూరు, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: గురువారం పలు ప్రభుత్వ కార్యాలయాల్లో తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ నివాస్. అవుట్ పాల్ స్లూయిస్లా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబు వినతి. సముద్రపు ఆటు పోట్ల సమయంలో ఉప్పు నీరు ఎగువకు తట్టకుండా భారీ వర్షాలు కురిసినప్పుడు పొలాల్లో మురుగు పోయేందుకు ఉపయోగపడే అవుట్ పాల్ స్లూయిస్లా సమస్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు జిల్లా కలెక్టర్ నివాస్ ను కోరారు. దివిసీమ లో ఉన్న అవుట్ పాల్ స్లూయిస్లా మరమ్మతులు చేయవలసిన అవసరం ఉందని, ఇరిగేషన్, డ్రైనేజీ అధికారుల మధ్య సమన్వయ లోపంతో ఆ పనులు ముందుకు సాగడం లేదని రమేష్ బాబు కలెక్టర్ కు వివరించారు. అందుకు కలెక్టర్ ఈ సమస్య పై సమీక్ష నిర్వహించి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. -సచివాలయాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్. - కోడూరు మండలం లోని సచివాలయాల పనితీరు ఎలా ఉంది అని గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోడూరు సచివాలయం-1 పరిశీలించారు ఫీవర్ సర్వే ఇతరత్రా రికార్డులు పరిశీలించి వాటి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సచివాలయం బయటపెట్టిన నోటీస్ బోర్డ్ లోని సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

-కలెక్టర్ విఆర్ఓలను నిలదీశారు. -

పాసు పుస్తకాల జారీ విషయంలో జాప్యం ఎందుకు.

-రైతులు తమ పంట పొలాలకు సంబంధించి పాసుపుస్తకాలు అందించాలని మీ సేవ, సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకుంటే వాటి జారీ విషయంలో విఆర్వోలు రెవెన్యూ అధికారులు జాప్యం వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. తాసిల్దార్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టిన కలెక్టర్ వీఆర్వోల పనితీరును పరిశీలించారు. రెవెన్యూ పరంగా పెండింగ్లో ఉన్న పాస్ పుస్తకాల సంఖ్య ను పరిశీలించి, వీటి జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పాత పుస్తకాల జారీ విషయం పై అసంతృప్తి వ్యక్తం చేసి, దీనిపై నివేదిక ఇవ్వాలని ఆర్డిఓ ఖాజావలిని కోరారు.



## ప్రభుత్వానికి అండగా ఉంటాము: బొందిలి సేవ సమాజ్

గుంటూరు, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు జిల్లా తాడేపల్లి లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన బొంధిలి వెల్ ఫేర్ %ఢ% దవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ మీటింగ్ లో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణ రెడ్డి, ఏమ్మెల్సి లేళ్ల అప్పిరెడ్డి,శాసనసభ్యులు కిలారు రోశయ్య,నవరత్నాలు వైస్ చైర్మన్ నారాయణ మూర్తి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ ఎస్. కిషోర్ సింగ్, మరియు కార్పొరేషన్ డైరెక్టర్లు , కులసంఘల నాయకులు పాల్గొన్నా సమీక్ష సమావేశంలో నరసరావుపేట బొందిలి సేవ సమాజ్ కమిటీ సభ్యులు, బొందిలి సోదరులు పాల్గొని తమ సమస్యలను తెలియజేశారు ముఖ్యంగా చరిత్ర కలిగిన కోటప్పకొండ దేవస్థానం వద్ద అన్ని సామాజిక వర్గాల సోదరులకు అన్నదాన సత్రాలు ఉన్నాయని వారితో పాటు బొందిలి సేవ సమాజ్ వారికి అన్నదాన సత్రం లేదని. బొందిలి సేవ సమాజ్ వారికి సత్రం కావాలని స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వారి దృష్టి కి తీసుకొని వెళ్ళగానే వారు సానుకూలంగా స్పందించి వెంటనే బొందిలి సేవ సమాజ్ వారికి కోటప్పకొండ వద్ద భూమి కేటాయించి వారి సువర్ణ హస్తాలతో శంకుస్థాపన చేశారని బొందిలి సేవ సమాజ్ వారు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కీ రుణపడి అండగా ఉంటామని విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు తెలియజేశారు. అదేవిధంగా బొందిలి సోదరులు పడుతున్నా సాధక బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని ప్రభుత్వం వారు మాట్లాడుతూ రాబోవు రోజులలో బొందిలి కులస్తులకు రిజర్వేషన్ల ద్వారా, నవరత్నాల ద్వారా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయబడుతోందని,మంచి రోజులు వస్తాయని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ బొందిలి సంఘం అధ్యక్షులు కృష్ణ సింగ్, వైస్ ప్రెసిడెంట్ కె.పండరీ బాయి,జాయింట్ సెక్రటరీ మోహన్ సింగ్, నరసరావుపేట బొందిలి సేవ సమాజ్ అధ్యక్షులు విజయ్ ప్రతాప్ సింగ్, సెక్రటరీ రాం బాలాజీ సింగ్, కె.బాబీ సింగ్, అశోక్ సింగ్, వీరాంజనేయా సింగ్, కమలా బాయి, ప్రియా సింగ్, శారదా బాయి,చిన్న హనుమాన్ సింగ్, తదితరులు హాజరయ్యారని గురువారం నరసరావుపేట బొందిలి సేవ సమాజ్ వారు తెలిపారు.

## త్వరలో కెనరా రొబెకో వాల్యూ ఫండ్ ను ఆవిష్కరణ

తిరుపతి, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: కెనరా రొబెకో ఎస్సెట్ మేనేజ్ మెంట్ కంపెనీ లిమిటెడ్ తమ నూతన ఫండ్ ఆఫర్ ( ఎన్ఎఎఫ్ఓ ), కెనరా రొబెకో వాల్యూ ఫండ్ ను ఆవిష్కరిస్తున్నట్లు వెల్లడించింది. ఈ ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్ , అత్యుత్తమంగా తగిన వాల్యుయేషన్ సాంకేతికతను వినియోగిస్తుంది. కం పెనీ యొక్క నికర విలువను చేరుకోవడానికి పలు ఆర్థిక పారా మీటర్ లతో పాటుగా వాల్యుయేషన్ సాంకేతికతల ఆధారంగా, తక్కువ విలువలు కలిగిన వ్యాపారాలను గుర్తించి, ఎంపిక చేస్తుంది. కెనరా రొబెకో వాల్యూ ఫండ్ ఆ తరువాత పోర్ట్ ఫోలియోను ఆపర్చ్యునిటీ పరిమాణం, పోర్ట్ ఫోలియో కోసం నిర్వచించిన రిస్క్ పరిమితులు దృష్టిలో పెట్టుక అని పోర్ట్ ఫోలియోను నిర్మిస్తుంది. కెనరా రొబెకో వాల్యూ ఫండ్, ఈక్విటీలలో గణనీయమైన ఎక్స్పోజరు తీసుకుంటుంది తక్కువవిలువ కట్టబడిన కంపెనీలపై దృష్టిసారించి భారతీయ మార్కెట్ లో వైవిధ్యమైన పోర్ట్ ఫోలియోనుంచి దీర్ఘకాలిక మూలధన వృద్ధిని పొందాలని లక్ష్యంగా పెట్టుకుందని కెనరా రొబెకో సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ మోహిత్ భాటియా తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సేవలు



వేటపాలెం, ఆగష్టు 25 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సేవలు అందిస్తున్నట్లు ఓరుగంటి వీధిలోని ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నిరుపమా అన్నారు. గురువారం విలేఖరులతో మాట్లడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలికసదుపాయాలు మెరుగు పరిచారన్నారు. విద్యార్థులకు జగనన్న కిట్లు పంపిణి చేశామని అందులో 2జతల యూనిఫారాలు(క్లాత్), ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, ఒక సెట్ పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్ అందించామన్నారు. అలాగే మధ్యానం విద్యార్థులకు పోషక ఆహారం అందిస్తున్నామన్నారు. అమ్మవడి అర్హులందరి నుంచి అర్జీలు తీసుకున్నామన్నారు. కరోనా కారణంగా, ఈ సంవత్సరం విద్యార్థులు అధిక సంఖ్యలో ఉండటంతో బల్లకు ఇద్దరి చొప్పునే కుర్చోబెడుతున్నామని అదనంగా ఉన్నవారు నేలపై కుర్చోక తప్పడం లేదన్నారు.

## ఏపీసీసీ అధ్యక్షుడి కుమారుడి పెళ్లికి ప్రముఖులు

శంషాబాద్,ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని మేఫేర్ పంక్షన్ హాల్లో గురువారం ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ శైలజానాథ్-డాక్టర్ మోక్షప్రసూన దంపతుల ఏకైక కుమారుడు డాక్టర్ రుత్విక్‌హృదయ్ వివాహం హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ తరుణి-డాక్టర్ సాథే రాజ్‌కుమార్ దంపతుల ఏకైక కుమార్తె డాక్టర్ కీర్తనతో గురువారం జరిగింది. ఈ వివాహానికి మాజీ ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఏబీఎన్-ఆంధ్రజ్యోతి సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ పెళ్లికి తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ పార్టీల ప్రముఖులు, పలువురు అధికారులు, అనధికారులు హాజరయ్యారు.

# కులాల గణనకు పెరుగుతున్న డిమాండ్

జనాభా లెక్కల్లో కులం ఎ ౕ రి గ ౕ ణ న ల ో ౕ కి తీసుకోవాల్సిందేనంటున్నాయి రాజకీయ పార్టీలు. బీజేపీ కూడా ఒక పార్టీగా అందుకు సానుకూలమే. కానీ కేంద్రప్రభుత్వం మాత్రం పెద్దగా స్పందించడం లేదు. ఈ నిర్ణయం తీసుకోవడంలో ప్రభుత్వాల లెక్కలు వేరు. నిజానికి ప్రజాస్వామ్యంలో ఓట్ల లెక్కలే రాజ్యం చేస్తున్నాయి. కులాలవారీ ప్రాధాన్యాలు పెరిగిపోయాయి. అభ్యర్థుల ఎంపిక మొదలు , మంత్రివర్గాల్లో స్థానాల వరకూ అన్నిటా కులం లెక్కలే. మరి వివిధ సామాజిక కులాల జనాభాను ఒక నిర్దిష్టమైన పరిణామంలో సాధికారికంగా నిరూపించేందుకు సెన్సెస్ ను వినియోగించుకోవచ్చు. కానీ ప్రభుత్వాలు రకరకాల కారణాలతో వెనకంజ వేస్తున్నాయి. గడచిన 20 సంవత్సరాలుగా ఈ డిమాండ్ వినవస్తూనే ఉంది. దానంతటదే పక్కనపడుతోంది. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ స్థూలంగా జనాభా లెక్కల్లో కులగణనను ప్రామాణికంగా తీసుకోవడం లేదు. కేవలం షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, ఇతరులు అనే మూడు కేటగిరిల్లోనే జనాభాను పరిగణిస్తున్నారు. దేశవ్యాప్తంగా క్రమేపీ రిజర్వేషన్ సంస్కృతి విస్తరిస్తోంది. కేంద్రమే స్వయంగా ఓబీసీ ప్రవేశపెట్టింది. ఈబీసీని ఆచరణలోకి తెచ్చింది. ఇక రాష్ట్రాలు రిజర్వేషన్లను రకరకాల రూపంలో అమలు చేస్తున్నాయి. ఆయా సామాజిక వర్గాలను ఉద్ధరించాలన్న లక్ష్యం కంటే ఓట్లుగా మలచుకోవాలనే తపనే ఎక్కువ. ఈ నేపథ్యంలోనే సామాజిక సంతులనం దెబ్బతింటోంది. వివిధ కులాలు తమ జనాభాను ఎక్కువ చేసి చూపేందుకే ప్రయత్నం చేస్తున్నాయి. తద్వారా ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రయోజనం ఎక్కువగా పొందాలనేది ఆయా వర్గాల లక్ష్యం. దీనివల్ల సమాజం నుంచి చేయూత పొందాల్సిన వర్గాలు అన్యాయానికే గురవుతున్నాయి. అందుకే ప్రతి పది సంవత్సరాలకోసారి నిర్వహించే జనాభా లెక్కల్లో కచ్చితంగా కులాలవారీ జనాభాను తేల్చడం అవసరమైన అంశమే.రాజకీయ పార్టీలు ప్రజలను మనుషులుగా చూడటం మానేశాయి. ఓట్ల కిందనే పరిగణనలోకి తీసుకుంటున్నాయి. జనాభా లో అధిక సంఖ్యలో ఉండాలి. లేదా ఆర్థికంగా బలంగా ఉండి, ఓట్లను గంపగుత్తగా కొనుగోలు చేయగల సామర్థ్యం ఉండాలి. అటువంటి వారే చట్టసభలకు అభ్యర్థులుగా ఎంపిక అవుతున్నారు. వారే పాలకులుగా మారుతున్నారు. సామాజిక సంక్షేమం, బలహీనవర్గాలను ఆదుకోవడం వంటి కబుర్లన్నీ మెరమెచ్చు మాటలే. ఆయా వర్గాలకున్న ఓటు బ్యాంకును దృష్టిలో పెట్టుకునే సంక్షేమ పథకాలను ఆచరణలోకి తెస్తున్నారు. తీవ్రంగా వెనకబడిన వారిని ప్రధాన స్రవంతిలోని వర్గాలకు సమానంగా తేవాలనే సామాజిక లక్ష్యం కనిపించడం లేదు. ఈ నేపథ్యంలోనే బలమైన సామాజిక వర్గాలు రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలకోసం రాజకీయ పార్టీలను బ్లాక్ మెయిల్ చేస్తున్నాయి. దీంతో బలహీనంగా ఉన్నవారు నష్టపోతున్నారు. దీనికి పరిష్కారం సమాజంలో వివిధ వర్గాల జనాభాను సాధికారికంగా తేల్చి, తర్వాత వివిధ ప్రభుత్వ పదవులు, సామాజిక అంతస్థులో ఎవరెక్కడ ఉన్నారో లెక్క తీస్తే సరిపోతుంది. దానికనుగుణంగా సీట్ల కేటాయింపు, పదవుల పంపిణీ చేయవచ్చు. లేకపోతే కొన్ని వర్గాలు, పలుకుబడి కలిగిన వారికే రాజకీయ పార్టీలు పెద్దపీట వేస్తున్నాయి. భారతదేశంలో రిజర్వేషన్ కోరుకోని వారిదే తప్పు అన్నట్లుగా మారింది పరిస్థితి. దాదాపు అన్ని సామాజిక వర్గాలు రిజర్వేషన్ కోటాలో తమను చేర్చాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే రిజర్వేషన్ పరిధిలో ఉన్నవర్గాలు తమకు మరింత మెరుగ్గా ఫలితాలు లభించేందుకు గాను ఇంకా మెరుగైన కోటా పరిధిలోకి తేవాలని డిమాండ్ చేస్తున్నాయి. అనుచితమైన ప్రయోజనం పొందాలని వెంపర్లాడుతున్నారు. ఎస్సీ,ఎస్టీ వర్గాల వారు కూడా పది ఇరవై సంవత్సరాల తర్వాత సమాజంలో ఇతరులతో సమాన స్థాయికి చేరుకొంటారని అంబేద్కర్ భావించారు. రిజర్వేషన్ దీర్ఘకాలం ఉండటం వాంఛనీయం కాదని పేర్కొన్నారు. కానీ 75 సంవత్సరాల తర్వాత కూడా రిజర్వేషన్ అన్నది మరింత గా విస్తరించింది. ప్రయోజనాలు పలచనైపోయాయి. రాజకీయ పార్టీలు ప్రతి ఎన్నికల సందర్భంలోనూ కొన్ని కొత్తకులాలకు రిజర్వేషన్ ఇస్తామంటూ నమ్మబలుకుతున్నాయి. అవసరాన్ని బట్టి వాటిని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. సమాజంలో ఒత్తిడి రాజకీయాలు పెరిగిపోయాయి. సామాజిక వెనకబాటుతనం కంటే అనుచిత లబ్ధి కోసం కొన్ని వర్గాలు ఆశపడటం, వాటికి రాజకీయ పార్టీలు దన్నుగా నిలవడం పరిపాటిగా మారింది. ఇది సమాజంలో సంక్షోభానికి కారణమవుతుంది. అందుకే ఎవరి జనాభా ఎంత ఉందనేది తేలాలి. ఇప్పటివరకూ ఆయా వర్గాలు పొందిన ప్రయోజనాలు వెల్లడి కావాలి. లోపాలను అనుసరించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. రిజర్వేషన్లకు అవసరమే ప్రాతిపదిక కావాలి. అంగబలంతో కొన్ని వర్గాలు మాత్రమే రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తే మిగిలిన వర్గాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే ఈ ఏడాది జరగబోయే జనగణనలో కచ్చితంగా కులాలవారీ లెక్కలు సేకరిస్తేనే మంచిది.

# ఫార్మాకు భారీగా పెట్టుబడులు

ముంబై,ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: మెడిసిన్స్ తయారీలో కీలకమైనది యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియెంట్ (ఏపీఐ). కానీ, దీన్ని తయారు చేసే కంపెనీలు గత పదేళ్ల పెద్దగా లాభపడలేదు. పెట్టుబడులు ఎక్కువగా అవసరం ఉండడం, చైనీస్ కంపెనీలతో పోటీపడలేకపోవడంతో దేశ ఏపీఐ ఇండస్ట్రీ అనుకున్నంతగా ఎదగలేదు. కరోనా తర్వాత ఈ పరిస్థితులతో మార్పు కనిపిస్తోంది. కరోనా సంక్షోభం ముందు వరకు ఒకలా కనిపించిన ఏపీఐ ఇండస్ట్రీ, ఇప్పుడు కొత్తగా కనిపిస్తోంది. పెద్ద పెద్ద ప్రైవేట్ ఈక్విటీ (పీఈ) కంపెనీలు, వెంచర్ క్యాపిటలిస్టులు దేశంలోని ఏపీఐ కంపెనీల వెనకపడుతున్నాయి. దీనికొక ఉదాహరణ కూడా ఉంది. ముంబైకి చెందిన ఓ ఏపీఐ తయారీ కంపెనీ, తమ బిజినెస్‌లో కొంత వాటాను అమ్మేందుకు బయ్యర్ల కోసం వెతుకుతుండేది. తాజాగా ఈ కంపెనీ మొత్తాన్ని కొనేందుకు పీఈ కంపెనీలు పోటీ పడుతున్నాయి. ఈ కంపెనీని నడుపుతున్న ఫ్యామిలీ మెంబర్స్ కూడా బిజినెస్‌ను అమ్మేయాలంటే ఇదే మంచి టైమ్ అని భావిస్తున్నారు. కరోనా సంక్షోభం తర్వాత దేశ ఏపీఐ ఇండస్ట్రీపై ఇన్వెస్టర్ల ఫోకస్ పెరిగిందని అంటున్నారు ఎనలిస్టులు. ఈ ఏడాదిలో సెకంట్ సైంటిఫిక్ లిమిటెడ్‌ను గ్లోబల్ పీఈ కంపెనీ కార్లీల్ గ్రూప్ కొనుగోలు చేసింది. ఆర్ఏ కెమ్ ఫార్మా, జేసీఎల్ కెమికల్స్ కంపెనీలను అడ్వెంట్ ఇంటర్నేషనల్ కార్పొరేషన్ కొనుగోలు చేయగా, అంజన్ డ్రగ్ ప్రైవేట్ లిమిటెడ్‌ను పేగ్ కొనుగోలు చేసింది. మోర్ఫెన్ ల్యాబ్‌లో 10 శాతం పీఈ ఇన్వెస్టర్లు కొనుగోలు చేశారు. ఇవి కేవలం గత కొన్ని నెలల్లో జరిగిన పెద్ద డీల్స్ మాత్రమే. కాగా, ఏపీఐ కంపెనీలు రా మెటీరియల్స్‌ను వాడుకొని మెడిసిన్‌లో కీలకమైన ఏపీఐని తయారు చేస్తాయి. ఏపీఐని వాడుకొని డ్రగ్స్,మెడిసిన్‌ను ఫార్మా కంపెనీలు తయారు చేస్తాయి. పన్నెండళ్లలో ఏపీఐ ఇండస్ట్రీ పెద్దగా ఎదగలేదు. దేశ ఏపీఐ సెక్టార్‌లో ఉద్యోగులపై వచ్చే రిటర్న్ (ఆర్ఓసీఈ) చాలా తక్కువగా ఉంటుందని హెల్త్‌కేర్ సెక్టార్‌పై ఎక్కువగా ఫోకస్ చేసే పీఈ కంపెనీ క్వాడ్రియా క్యాపిటల్ ఫౌండర్ అమిత్ వర్మ అన్నారు. పెద్ద మొత్తంలో పెట్టుబడులు అవసరం ఉండే ఈ సెక్టార్‌లోకి తామెందుకు ఎంటర్ అవ్వాలని ఇన్వెస్టర్లు అనుకునేవారని చెప్పారు. దీనికి తోడు చైనీస్ ఏపీఐ కంపెనీల వలన ఇండియన్ ఏపీఐ కంపెనీలు పెద్దగా పాపులర్ అయ్యేవి కావు. చైనీస్ కంపెనీలతో పోటీపడడానికి రేట్లను తగ్గిస్తే, కంపెనీల ప్రాఫిట్ మార్జిన్స్ తగ్గిపోయేవి అని అమిత్ పేర్కొన్నారు. కన్సల్టెన్సీ కంపెనీ పీడబ్ల్యూసీ రిపోర్ట్ ప్రకారం, 2020 నాటికి దేశంలో అవసరమయ్యే ఏపీఐ అవసరాల్లో 50 శాతం దిగుమతులపైనే ఆధారపడ్డాం. మిగిలిన 50 శాతాన్ని ఇండియన్ కంపెనీలు అందిస్తున్నా, ఏపీఐలను తయారు చేయడానికి రా మెటీరియల్స్ కోసం మళ్లీ చైనా వైపే చూస్తున్నాం. దీంతో అక్కడ రా మెటీరియల్ ఇండస్ట్రీ పెరుగుతోంది. చైనాలో స్పెషల్ ఎకనామిక్ జోన్‌లు మన దగ్గర ఉన్న వాటి కంటే 10?15 రెట్లు పెద్దగా ఉంటాయి. దీంతో కంపెనీలు తమ క్యాపెక్స్?లను తగ్గించుకోవడానికి వీలుంటుంది. అప్పులు కూడా 5?7 శాతం వడ్డీ వద్ద దొరుకుతాయి. అదే ఇండియాలో 11?14 శాతం చెల్లించాల్సి ఉంటోంది. మొత్తం ఖర్చుల్లో లాజిస్టిక్ ఖర్చులు చైనాలో 1 శాతాన్ని దాటటడం లేదు. ఇండియాలో3 శాతంగా ఉందని ఈ రిపోర్ట్ పేర్కొంది. దీనర్థం గత పదేళ్ల నుంచి దేశ ఏపీఐ కంపెనీలు చైనీస్ కంపెనీలతో పోటీపడడంలో ఇబ్బంది పడుతున్నాయని. ఆర్చిడ్ ఫార్మా, స్టెర్లింగ్ బయోటెక్ వంటి కంపెనీలు దివాలా కోర్టుల వరకు వెళ్లడం తెలిసిందే. మరీ సడెన్‌గా ఏపీఐ ఇండస్ట్రీ మారడానికి కారణమేంటి? ఒకటే సమాధానం 'కరోనా సంక్షోభం'. కరోనా వలన ఈ ఇండస్ట్రీవైపు ఇన్వెస్టర్లు చూడడం పెరిగింది. 'కరోనా వలన మెడిసిన్స్ వాడకం పెరిగింది. దీంతో మొత్తం మార్కెట్ విస్తరిస్తోంది' అని క్వాడ్రియా క్యాపిటల్ ఫౌండర్ అమిత్ వర్మ అన్నారు. దీనికి తోడు ఎటువంటి జియోపొలిటికల్ సమస్యలు లేని ప్లేస్‌లకు సప్లయ్ చెయిన్‌ను షిఫ్ట్ చేసుకోవాలని కంపెనీలు చూస్తున్నాయి. చాలా కంపెనీలు తమ బిజినెస్‌లలో కొంత భాగాన్ని చైనా నుంచి ఇండియాకు షిఫ్ట్ చేస్తున్నాయి. ఏపీఐ ఇండస్ట్రీపై ఫోకస్ పెరగడానికి ఇదొక కారణం. ఎన్విరాన్‌మెంట్ రూల్స్‌ను చైనీస్ ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తుండడంతో కూడా ఇన్వెస్ట్‌మెంట్లు చైనా కంటే ఇండియాలోకి వస్తున్నాయి. 2020?21 ఆర్థిక సంవత్సరంలో దేశ డ్రగ్, ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ 18 శాతం పెరిగి 24 బిలియన్ డాలర్లకు (ఎక్స్‌పోర్ట్స్) చేరుకుంది. ఇండియన్ ఫార్మా ఇండస్ట్రీ 2024 నాటికి 65 బిలియన్ డాలర్లకు, 2030 నాటికి 120 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. పెరుగుతున్న ఏపీఐ ఇండస్ట్రీపై పీఈ కంపెనీలు కన్నేశాయని అమిత్ అన్నారు. గత ఏడాది కాలంలో దేశ ఫార్మా ఇండస్ట్రీలోకి 1.5 బిలియన్ డాలర్ల ఇన్వెస్ట్‌మెంట్లు వచ్చాయని పేర్కొన్నారు. పీఈ, వెంచర్ క్యాపిటలిస్ట్ ఇన్వెస్ట్‌మెంట్లు ఐదు రెట్లు పెరిగాయని చెప్పారు. సాధారణంగా పీఈ ఇన్వెస్టర్లు ఎంటర్ అయిన తర్వాత ఐదు?ఏడేళ్ల వరకు ఉండి, తర్వాత తమ వాటాలను అమ్మేసుకుంటారు. కొన్ని ఏపీఐ కంపెనీల వాల్యుయేషన్ ఎక్కువగా ఉన్నా, ఇన్వెస్ట్ చేయడానికి ఇన్వెస్టర్లు ముందుకొస్తున్నారు. మైక్రోఫైనాన్స్, బిజినెస్ ప్రాసెస్ అవుట్ సోర్సింగ్ (బీపీఓ), గోల్డ్ లోన్స్ వంటి సెక్టార్లు ఒకప్పుడు పీఈ కంపెనీలకు ఫేవరేట్‌గా కనిపించాయి. ఏపీఐ ఇండస్ట్రీలో కూడా అదే ట్రెండ్ కనిపిస్తోందని ఎనలిస్టులు అభిప్రాయపడుతున్నారు. హికల్ లిమిటెడ్, ఆర్తి డ్రగ్స్, సోలరా యాక్టివ్ ఫార్మా సైన్స్ షేర్లు కిందటేడాది మార్చి నుంచి ఇప్పటి వరకు ఐదు?ఏడు రెట్ల వరకు పెరిగాయి. అతిపెద్ద ఏపీఐ మాన్యుఫాక్చరర్ దివీస్ ల్యాబ్స్ కూడా ఇన్వెస్టర్లకు మంచి లాభాలను తెచ్చిపెట్టింది. ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎల్ఐ స్కీమ్ కూడా ఇన్వెస్ట్‌మెంట్లను ఆకర్షించడంలో సాయపడుతోంది. ఫార్మా సెక్టార్లో పీఎల్ఐ కింద ఇన్వెస్ట్ చేసేందుకు మొత్తం 46 అప్లికేషన్లు వచ్చాయి. ఈ కంపెనీలు సుమారు రూ. 5,355 కోట్లను ఇన్వెస్ట్ చేయనున్నాయి.

# ఏపీలో టీడీపీ కాంగ్రెస్... పొత్తు..?

విజయవాడ, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: కాంగ్రెస్ కు కొంత దేశ వ్యాప్తంగా అనుకూల వాతావరణం కన్పిస్తుంది. అయితే ఒంటరిగా పోటీ చేయలేకపోయినా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పొత్తుతోనే గెలుపు గుర్రం ఎక్కే అవకాశాలు కన్పిస్తున్నాయి. మోదీపై వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను ఈసారి ఖచ్చితంగా సొంతం చేసుకోవాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తుంది. అందుకోసం అన్ని రాష్ట్రాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ప్రతి రాష్ట్రంలో లోక్ సభలో కొన్ని సీట్లను సొంతం చేసుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తున్నట్లు కన్పిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అడుగింటిపోయింది. దాని ఓటు బ్యాంకు కూడా జగన్ ఎగరేసుకు పోవడంతో మళ్లీ మొదటి నుంచి మొదలు పెట్టాల్సి ఉంది. రాష్ట్రాన్ని ఏకపక్షంగా విభజించడంతో ఏపీలో కాంగ్రెస్ పట్ల ప్రజల ఆగ్రహం ఇంకా చల్లారలేదు. ప్రత్యేక హోదా హామీతో మరోసారి వారిని ప్రసన్నం చేసుకోవాలని భావిస్తున్నారు. ఇందుకోసం వచ్చే ఎన్నికల్లో టీడీపీతో పొత్తు పెట్టుకునే దిశగానే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. టీడీపీ బీజేపీతో కలవని పరిస్థి?తి. తాము అసెంబ్లీ సీట్ల కంటే పార్లమెంటు స్థానాలు అత్యధికంగా ఇస్తే చాలన్న ఒప్పందంతో టీడీపీ అధినేత చంద్రబాబును కలవాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం భావిస్తుంది. అందుకే ఈ నెల చివరిలో పార్టీ సీనియర్ నేతలతో రాహుల్ గాంధీ సమావేశం అవుతున్నారు. ఇందులో రాజకీయాలకు గత రెండేళ్ల నుంచి దూరంగా ఉంటున్న రఘువీరారెడ్డిని సయితం ఆహ్వానించారు. పాత నేతలను తిరిగి పార్లమెంటుకు పోటీ చేయాలన్న ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ ఉంది. వ్యక్తిగత ఇమేజ్ ఉండటంతో అది టీడీపీకి కూడా ఉపయోగ పడుతుందని, పార్లమెంటు ఎన్నికలకు సీనియర్లు పోటీ చేస్తే టీడీపీకి అసెంబ్లీ ఎన్నికల్లోనూ లాభిస్తుందని కాంగ్రెస్ హైకమాండ్ అంచనా వేస్తుంది. దీనిపై పూర్తి స్థాయిలో చర్చించిన తర్వాత చంద్రబాబు వద్దకు రాయబారం పంపాలన్నది కాంగ్రెస్ పార్టీ ఆలోచనగా ఉంది. మొత్తం మీద కేంద్రంలో అధికారంలోకి రావడం కోసం వీక్ గా ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ కొత్త ఎత్తుగడలకు దిగుతుంది.

# ఏపీ బీజేపీలోనూ పాదయాత్ర..?

విజయవాడ, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ బీజేపీని బలోపేతం చేయడం ఇప్పుడు పార్టీ నేతలపై కేంద్రంలోని బీజేపీ పెద్దలు పెట్టిన పెద్ద టాస్క్. “మీరు ఏం చేస్తారో.. తెలీదు. పొరుగున ఉన్న కర్ణాటకలో చూడండి.. పార్టీ అధికారంలోకి వచ్చింది. మరిమీకు అన్ని వనరులు ఇస్తున్నాం. పదవులు ఇస్తున్నాం. మీరు స్పందించకపోతే.. కష్టం. మీరు ఏం చేసినా.. పార్టీని బలోపేతం చేయాలి“-ఇదీ.. ఇటీవల కేంద్ర బీజేపీ చీఫ్ జేపీ నడ్డా నుంచి ఏపీ బీజేపీ నేతలకు అందిన సమాచారం. దీంతో ఏపీలో ఏదో ఒక ప్లాన్ చేసి పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నాయకులు ధృఢంగా నిర్ణయించుకున్నారు. దీనిపై పెద్ద ఎత్తున కసరత్తు కూడా చేశారు. ఈ క్రమంలోనే పాదయాత్ర చేయాలని కొందరు సీనియర్లు సూచించారు. అయితే.. దీనికి ఎవరు ముందుకు వస్తారు ? ఎలా ముందుకు వెళ్లాలి ? అనే విషయంపై మాత్రం సందేహాలు నెలకొన్నాయి. ఎందుకంటే.. పాదయాత్ర అనగానే.. చాలా మంది నోరెళ్ల బెట్టారని సమాచారం. పైగా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ.. పాదయాత్ర చేయడం ఎందుకు? ఏపీకి కావాల్సిన నిధులు.. ఇతర సమస్యల పరిష్కారంపై దృష్టి పెడితే.. మంచిదని రాష్ట్ర బీజేపీ చీఫ్ సోము వీర్రాజు చెప్పినట్టు తెలుస్తోంది. అయితే.. కేంద్రం మాత్రం ఏపీ విషయంలో ఇవేవీ ఇవ్వకుండానే పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచిస్తోంది.అయినప్పటికీ.. ఇప్పుడున్న పొజిషన్‌లో బీజేపీ రాష్ట్రంలో బలపడాలంటే.. ఖచ్చితంగా ఫ్లాగ్ షిప్ కార్యక్రమం చేపట్టాలని యువ నేతలు సూచిస్తున్నారు. దీనిపై నేతల మధ్య తర్జన భర్జన సాగుతున్న మాట వాస్తవం. ఏదో మీడియా ముందుకువచ్చి.. రెండు మూడు విమర్శలు చేయడం , తర్వాత సైలెంట్ అయిపోవడం వల్ల ప్రయోజనం లేదనేది యువ నేతలు ఖచ్చితంగా చెబుతున్నారు. అయితే.. జిల్లాల వారీగా పాదయాత్ర చేయడం మంచిదని మరికొందరు సూచిస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో దీనినివాయిదా వేసి.. జనవరి తర్వాత.. నిర్ణయం తీసుకుంటే మంచిదని.. మాజీ చీఫ్ సలహా ఇచ్చారట.మొత్తానికి పాదయాత్రపై బీజేపీలో పెద్ద ఎత్తున సమాలోచనలు అయితే.. జరిగాయి. దీనిపై నిర్ణయం మాత్రం తీసుకోవాల్సి ఉందని అంటున్నారు. మరి చివరికి ఏం చేస్తారో చూడాలి. ఇక్కడ చిత్రం ఏంటంటే.. గతంలో పార్టీ చీఫ్‌గా ఉన్న కన్నా లక్ష్మీనారాయణ కూడా ఇదే ప్రతిపాదన చేసినప్పుడు.. వ్యతిరేకించిన ఒకరిద్దరు నేతలు ఇప్పుడు యాత్రకు మొగ్గు చూపడం. దీంతో బీజేపీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఏ రేంజ్‌లో ఉందో అర్థమవుతోందని అంటున్నారు పరిశీలకులు.

# ఏపీలో నెంబర్ 2 గా భారతి



గుంటూరు, ఆగష్టు 26, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో ముందస్తు ఎన్నికలు వస్తాయా ? ఒకప్పుడు 2018లో తెలంగాణలో వచ్చినట్టుగానే ముందస్తుకు ఏపీ సర్కారు కూడా మొగ్గు చూపుతోందా ? ప్రస్తుతం ప్రతిపక్షాలు, ప్రభుత్వ వ్యతిరేక మీడియా చేస్తున్న తీవ్ర వ్యతిరేక ప్రచారం నుంచి బయట పడేందుకు జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచన చేస్తున్నారా? అంటే.. వైసీపీ వర్గాలు కూడా లోలోన అవుననే సమాధానమే ఇస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమీ బాగోలేదని.. జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ఏపీ అప్పుల ఊబిలోకి జారుతోందని.. ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున ప్రజల్లోకి వెళ్తున్నాయి. దీనికి ప్రభుత్వ వ్యతిరేక మీడియా కూడా ప్రచారం చేస్తోంది.దీని నుంచి తప్పించుకునేందుకు జగన్ ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేయాలో.. ఎన్ని ప్రకటనలు ఇవ్వాలో అన్నీ ఇస్తోంది. అయితే.. ఎక్కడా ప్రతిపక్షాలు వెనక్కి తగ్గడం లేదు. రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీని విధించే పరిస్థితి వస్తోందని.. ఇదే జరిగితే.. ఏపీకి ఇంతకన్నా అవమానం లేదని.. ప్రతిపక్ష టీడీపీనేతలు ప్రచారం చేస్తున్నారు. అదేసమయంలో జగన్ తీసుకున్న అనేక నిర్ణయాలను ఎండగడుతున్నారు. సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు నిధులను నేరుగా ఇస్తున్నందునే రాష్ట్రం అప్పుల పాలవుతోందని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో జగన్ ప్రభుత్వంపై విమర్శల దాడిని పెంచారు.మరి ఈ పరిస్థితి నుంచి జగన్ బయటపడే మార్గం, ప్రతిపక్షాల నోటికి తాళం వేసే మార్గం.. ఒక్కటేనని సీఎం భావిస్తున్నట్టు తెలుస్తోంది. గతంలో తెలంగాణ సర్కారు కూడా ప్రతిపక్షాల నోటికి తాళం వేయాలంటే.. ఎన్నికలకు వెళ్లాల్సిందేనని నిర్ణయించి.. ముందస్తుకు వెళ్లి విజయం దక్కించుకుంది. ఇదే సూత్రాన్ని ఏపీలోనూ అమలు చేయాలని.. ప్రజలు తనవైపు ఉన్నారో.. ప్రతిపక్షాల వైపు ఉన్నారో తేల్చుకునేందుకు ఇదే సరైన సమయమని జగన్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జగన్ తన సర్కారును మరో యేడాది టైంలో రద్దు చేసినా.. ఆశ్చర్యం లేదనే సంకేతాలు వస్తున్నాయి.అదే సమయంలో తన సతీమణిని భారతిని కూడా నేరుగా రాజకీయాల్లోకి తీసుకువచ్చి.. తన తర్వాత.. నెంబర్ 2 చేయాలనే ఆలోచన జగన్ చేస్తున్నట్టు ప్రచారం ఒకటి తెరమీదికి వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికలు వస్తేనే మంచిదని జగన్ అభిప్రాయ పడుతున్నట్టు వైసీపీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. అయితే.. ఇప్పుడు ముందస్తుకు వెళ్లడం వల్ల.. వచ్చే పరిణామాలను కూడా అంచనా వేస్తున్నారని.. దీనిపై ఇంటిలిజెన్స్‌ను కూడా రెండు రోజుల కిందట అలెర్ట్ చేశారని తెలుస్తోంది. ఈ నివేదికను బట్టి.. జగన్ ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. నిజానికి ఇప్పుడు కనుక ముందస్తు వస్తే.. బలమైన వైసీపీనే తిరిగి అధికారం చేపట్టడం ఖాయంగా కనిపిస్తోందని అంటున్నారు పరిశీలకులు.



# సెప్టెంబర్ 5న తెలుగు 'బిగ్ బాస్ 5' ప్రారంభం..!




బుల్లితెరపై బిగ్గెస్ట్ రియాలిటీ షో గా సంచలనం సృష్టించిన 'బిగ్ బాస్'.. తెలుగులో ఇప్పటికే నాలుగు సీజన్లను విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ క్రమంలో ఇప్పుడు 'బిగ్ బాస్' సీజన్-5 లో అడుగుపెడుతోంది. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు.. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. తాజాగా 'బిగ్ బాస్-5' షో సెప్టెంబర్ 5వ తేదీ నుంచి ప్రారంభం కాబోతోందని అధికారికంగా ప్రకటించారు.'బిగ్ బాస్ తెలుగు' సీజన్-5 ప్రారంభ కార్యక్రమం వచ్చే నెల 5న సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానుంది. సోమవారం నుంచి శుక్రవారం ప్రతిరోజూ రాత్రి 10 గంటలకు టెలికాస్ట్ అయ్యే ఈ రియాలిటీ షో.. శని ఆదివారాల్లో మాత్రం రాత్రి 9 గంటలకే మొదలవుతుంది. ఇప్పటి వరకు నాలుగు సీజన్స్ ను సక్సెస్ ఫుల్ గా నిర్వహించిన 'స్టార్ మా' టీమ్.. "బిగ్ బాస్ 5" ను ప్రసారం చేయనుంది. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ఓటీటీలో కూడా ఈ తెలుగు రియాలిటీ షో అందుబాటులో ఉంటుంది.ఇకపోతే 'బిగ్ బాస్' హోస్టుగా మరోసారి కింగ్ అక్కినేని నాగార్జున సందడి చేయనున్నారు. అనేకమంది హీరోల పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ.. గత మూడు సీజన్లని విజయవంతంగా నడిపించి అత్యధిక టీఆర్పీ రావడానికి కారణమైన నాగ్ నే ఐదో సీజన్ కు వ్యాఖ్యాతగా నిర్ణయించారు. ఇప్పటికే విడుదలైన 'బిగ్ బాస్ 5' ప్రోమోలో 'చెప్పండి బోర్ డమ్ కి గుడ్ బై.. వచ్చేస్తోంది బిగ్ బాస్ సీజన్ 5' అంటూ స్టైలిష్ నాగార్జున తనదైన శైలిలో ఆకట్టుకున్నారు.అలానే 'బిగ్ బాస్ తెలుగు' షోలో పాల్గొనే కంటెస్టంట్ లను ఇప్పటికే ఫైనల్ చేశారు. సెలెక్ట్ చేయబడిన వారిని క్వారెంటైన్ లో ఉంచారు. 15 రోజుల క్వారెంటైన్ తర్వాత సెప్టెంబర్ 5న కంటెస్టంట్లు అందరూ 'బిగ్ బాస్ 5' హౌస్ లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారు. హౌస్ మేట్స్ అందరికీ కరోనా వ్యాక్సిన్ రెండు డోసులు వేసిన తర్వాతే బిగ్ బాస్ హౌస్ లోకి పంపనున్నారు. 'బిగ్ బాస్ 5' లో పార్టిసిపేట్ చేయబోయే కంటెస్టెంట్లు అంటూ అనేకమంది పేర్లు వినిపిస్తున్నాయి. వారిలో ఎవరెవరు సందడి చేస్తారనేది మరో పది రోజుల్లో వెల్లడవుతుంది. ఏదేమైనా హాలీవుడ్ లో పుట్టిన 'బిగ్ బాస్' కాన్సెప్ట్.. అక్కడి నుంచి బాలీవుడ్ కు అనంతరం దక్షిణాదిన అడుగు పెట్టి బుల్లితెర ప్రేక్షకులకు అసలైన మజాని పరిచయం చేసిందని చెప్పవచ్చు. ఇప్పుడు తెలుగులో రాబోతున్న 'బిగ్ బాస్ 5'.. నాగార్జున హోస్టింగ్ లో స్మాల్ స్క్రీన్ పై ఎలాంటి సంచలనాలు క్రియేట్ చేస్తుందో చూడాలి.

## లెజెండ్' విషయంలో నాకు అన్యాయం జరిగింది



బాలకృష్ణ మరియు బోయపాటి శ్రీనుల కాంబోలో వచ్చిన లెజెండ్ సినిమాతో విలన్ గా జగపతిబాబు నటించాడు. అప్పటి వరకు ఫ్యామిలీ హీరోగా మంచి పేరు దక్కించుకున్న జగపతి బాబు ఆ తర్వాత లెజెండ్ తో విలన్ గా ఎంట్రీ ఇచ్చాడు. లెజెండ్ సూపర్ హిట్ అయిన నేపథ్యంలో జగపతిబాబు విలన్ గా క్యారెక్టర్ ఆర్టిస్టుగా బిజీ అయ్యాడు. అయితే ఆ సినిమాలో తనకు అన్యాయం జరిగింది అంటూ జగపతి బాబు తాజా ఇంటర్వ్యూలో వ్యాఖ్యలు చేశాడు. విలన్ గా పవర్ ఫుల్ గా చూపించలేదు అంటూ సున్నితంగా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశాడు. లెజెండ్ సినిమాలో నాకు జరిగిన అన్యాయం గురించి మీకు తెలుసు అందరికి తెలుసు. ఆ సినిమాలో ఫైట్ల విషయంలో చెప్పింది ఒకటి చేసింది మరోటి. లెజెండ్ సినిమా లో హీరోకు పోటీగా విలన్ పాత్ర ఉంటుంది అన్నట్లుగా చెప్పి తీసుకున్నారట. కాని ఆ స్థాయిలో తన పాత్ర చూపించలేదు అంటూ నిర్మొహమాటంగా జగపతిబాబు వ్యాఖ్యలు చేశాడు. ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే జగపతి బాబు వ్యాఖ్యలను కొందరు సమర్థిస్తూ ఉండగా మరి కొందరు మాత్రం ఆయన తీరును విమర్శిస్తున్నారు. బాలకృష్ణ లెజెండ్ సినిమాలో నటించిన కారణంగానే ప్రస్తుతం జగపతిబాబు ఈ స్థాయిలో ఉన్నాడని.. అలాంటి సినిమా గురించి ఇలా విమర్శలు చేయడం భావ్యం కాదంటూ కొందరు అంటూ ఉండగా.. సినిమా అన్నప్పుడు హీరో విలన్ పోటీ పడితే హీరో గెలవాలి అప్పుడే అందరు ఓకే అంటారు అంటూ జగపతిబాబు వ్యాఖ్యలను ఉద్దేశించి కామెంట్స్ చేస్తున్నారు. బాలకృష్ణ తో చేస్తే అలాంటివి తప్పవు అంటూ కొందరు జగపతిబాబుకు మద్దతుగా వ్యాఖ్యలు చేశారు. మొత్తానికి జగపతి బాబు వ్యాఖ్యలు ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో వైరల్ అవుతున్నాయి

# ప్రభాస్ లుక్స్ పై నార్త్ ఆడియన్స్ నెగిటివ్ కామెంట్స్..!



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం నాలుగు పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉన్నారు. నాలుగు చిత్రాల్లోనూ వివిధ రకాల గెటప్స్ లో డార్లింగ్ కనిపించనున్నారు. ఈ క్రమంలో 'ఆదిపురుష్' షూటింగ్ కోసం ప్రస్తుతం ప్రభాస్ ముంబైలో ఉన్నాడు. అయితే డ్యాన్స్ రిహాసల్స్ కోసం స్టూడియోకి వెళ్తున్న ప్రభాస్ కెమెరాల కళ్ళకు చిక్కారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇందులో మేకప్ లేకుండా ఉన్న ప్రభాస్ లుక్స్ చూసి అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇదే అదనుగా చేసుకున్న బాలీవుడ్ ఆడియన్స్ కొందరు పనిగట్టుకుని ప్రభాస్ లుక్స్ పై ఫిజిక్ పై నెగెటివ్ కామెంట్స్ చేస్తున్నారు.ప్రభాస్ దాదాపు 50 ఏళ్ల మేనమామలా కనిపిస్తాడని.. మేకప్ లేకుండా అతన్ని చూడటానికి చాలా ఇబ్బందికరంగా ఉందని ఓ నెటిజన్ కామెంట్ చేసాడు. ప్రభాస్ అంకుల్ మాదిరిగా కనిపిస్తున్నారని ఒకడు కామెంట్ చేస్తే.. మిల్క్ మ్యాన్ లా ఉండాల్సిన వ్యక్తి ముసలివాడి లా అయ్యాడని మరొకడు ట్రోల్ చేసాడు. ఉత్తరాది ప్రేక్షకులు సౌత్ హీరోల లుక్స్ ఫిజిక్ ని ట్రోల్ చేయడం ఇదేమీ మొదటిసారి కాదు. గతంలో కూడా చాలాసార్లు ఇలా వ్యవహరించారు. అయితే వీరికి టాలీవుడ్ ఫ్యాన్స్ కూడా సోషల్ మీడియాలో ధీటుగా కౌంటర్ కామెంట్స్ తో సమాధానం చెబుతున్నారు.'బాహుబలి' సినిమాతో బాలీవుడ్ మార్కెట్ పై ఆధిపత్యం చెలాయించిన ప్రభాస్ ని ఉత్తరాది ఆడియన్స్ చాలాసార్లు తక్కువ చేయాలని ట్రై చేశారు. అయితే ప్రభాస్ మాత్రం సినిమా సినిమాకి తన స్థాయిని పెంచుకుంటూ పాన్ ఇండియా స్టార్ గా మారిపోయారు. అయినా డార్లింగ్ ప్రస్తుతం నాలుగు ప్రాజెక్ట్స్ తో నిర్విరామంగా వర్క్ చేస్తున్నారు. ఒకేసారి రెండేసి సినిమాలతో రెస్ట్ లేకుండా ఉండటం వల్ల తన లుక్ కొంచెం మారి ఉండొచ్చు. అలాంటి ఒక ఫోటోని పట్టుకొని హీరోని డీ ఫేమ్ చేయడం తగదని.. ప్రభాస్ స్టామినా ఏంటో ఇండియన్ బాక్సాఫీస్ కు ఇప్పటికే చూపించారని.. ఇలాంటివి అతన్ని తక్కువ చేయలేవని డార్లింగ్ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# వెటరన్ నిర్మాతను వదులుకోని మెగాస్టార్



మెగాస్టార్ చిరంజీవి-స్టార్ ప్రొడ్యూసర్ కె.ఎస్ రామారావు కాంబినేషన్ లో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రాల గురించి చెప్పాల్సిన పనిలేదు. 80-90వ దశకంలో ఆ కలయిక అంటే ఓ క్రేజ్. అభిలాష ఛాలెంజ్ మరణ మృదంగం రాక్షసుడు స్టూవర్టుపురం పోలీస్ స్టేషన్ లాంటి చిత్రాల్ని తెలుగు ప్రేక్షకులకు అందించిన ఘనత ఈ జోడీకే చెల్లింది. చిరంజీవికి మెగాస్టార్ గా అన్న బిరుదును ప్రధానం చేసింది కె.ఎస్ రామారావు. ఛాలెంజ్ సినిమా టైమ్ లోనే ఈ బిరుదును ఇచ్చారు. ఆ విషయాన్ని చాలా సందర్భాల్లో చిరంజీవి స్వయంగా వెల్లడించారు.ఇంకా వెంకటేష్.. నాగార్జున.. బాలకృష్ణ లాంటి స్టార్ హీరోలతోనూ కె.ఎస్.రామారావు ఎన్నో హిట్ చిత్రాలు నిర్మించారు. ఆ తర్వాత కాలక్రమేణా రామారావు గారు నిర్మాణం తగ్గించుకుంటూ వచ్చారు. ఈ గ్యాప్ లో ఎంతో మంది కొత్త నిర్మాతలు ఎంట్రీ ఇవ్వడం...స్టార్ నిర్మాతలుగా అవతరించడం జరిగింది. ఇదే సమయంలో మళ్లీ రామారావు గారు కంబ్యాక్ అయిన మునుపటి అంతా స్పీడ్ చూపించలేకపోయారు. ఆ తర్వాతి కాలంలో చిరంజీవి రాజకీయాల్లోకి వెళ్లిపోవడం మెగా కాంపౌండ్ నుంచి కొత్త హీరోలు ఎంట్రీ ఇవ్వడంతో సన్నివేశం మారింది. ఇదే సమయంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో తెరకెక్కించిన దమ్ము పెద్ద ఫ్లాపైంది. మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ తో కె.ఎస్ రామారావు తేజ్ ఐలవ్ యూ చిత్రాన్ని నిర్మించారు. అయితే రామ్ చరణ్..అల్లు అర్జున్...వరుణ్ తేజ్ లాంటి అగ్ర హీరోలతో ఆయన సినిమాలు చేయలేదు.ఈ నేపథ్యంలో ఆయనకు మెగా యంగ్ హీరోలు డేట్లు ఇవ్వలేదనే ఆరోపణలు తెరపైకి వచ్చాయి. తాజాగా వాటన్నింటికి తెర దించుతూ ఏకంగా మెస్టార్ చిరంజీవినే తన సినిమా లో కె.ఎస్.రామారావు ని భాగం చేసుకున్నారు. మెహర్ రమేష్ దర్శకత్వంలో వేదాళం చిత్రాన్ని భోళా శంకర్ టైటిల్ తో రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని అనీల్ సుంకర నిర్మిస్తున్నారు. ఈ సినిమా నిర్మాణంలో యాభై శాతం పెట్టుబడులు ఛాలెంజ్ నిర్మాత రామారావు తో పెట్టిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. నేరుగా చిరంజీవేని ఈ సినిమా నిర్మాణంలో భాగం పంచుకోవాలని కె.ఎస్ రామారావు గారిని కోరారుట. ఆ రకంగా తన వెటరన్ నిర్మాతలను వదులుకోనని చిరంజీవి పరోక్షంగా చెప్పకనే చెప్పారు.మెగాస్టార్ చిరంజీవి ఇటీవలి కాలంలో వరుసగా తనయుడు రామ్ చరణ్ ప్రారంభించిన కొణిదెల ప్రొడక్షన్స్ కంపెనీ సినిమాల్లోనే నటిస్తున్నారు. అడపాదడపా ఇతర బ్యానర్లను కలుపుకుని కొణిదెల బ్యానర్ ని బిల్డ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలి కాలంలో తిరిగి వెటరన్ నిర్మాతలను కలుపుకుని సినిమాలు చేయడం అంటే ఆయన స్నేహస్వభావానికి మంచితనానికి ఇది ప్రతీక అనుకోవాలి.

**వెటరన్ నిర్మాతలు అదృశ్యం**

మీ ఇంటికొస్తే ఏం ఇస్తారు? మా ఇంటికొస్తే ఏం తెస్తారు! అనే టైప్ ఫిలింమేకర్స్ ఇటీవలి కాలంలో పుట్టుకొచ్చారు. అందువల్లనే సినిమాల నిర్మాణం ఆపేశానని ఇంతకుముందు ప్రముఖ నిర్మాత దసరా బుల్లోడు ఫేం కీ.శే వి.వి.రాజేంద్ర ప్రసాద్ (జగపతిబాబు తండ్రి) తుపాకి ఎక్స్ క్లూజివ్ ఇంటర్వ్యూలో అన్నారు. నేటి జనరేషన్ మేకర్స్ ఆలోచనలు అస్సలు సరిపడవని నాటి నీతి నియమాలు నిబంధనలు ఆహ్లాదకర పరిస్థితి నేడు సినీనిర్మాణ రంగంలో లేదని కూడా ఆయన అన్నారు. వి.బి.రాజేంద్ర ప్రసాద్ చివరి రోజుల్లో ఫిలింనగర్ దైవసన్నిధానం బాధ్యతల్ని నిర్వహించారు. ఆధ్యాత్మికతను అనుసరించారు. నేటిరోజుల్లో చాలా మంది వెటరన్ నిర్మాతలు సినిమా రంగం నుంచి వైదొలగడానికి ఇప్పుడున్న స్పీడ్ కంట్రోల్ లేని అపరిమిత బడ్జెట్లు కారణమయ్యాయి. హీరో డామినేటెడ్ పరిశ్రమలో మనుగడ సాగించలేమని దాసరి వంటి వారు కూడా సినిమాల నిర్మాణం తగ్గించిన సంగతి తెలిసిందే. అలాగే ఇప్పుడున్న యూత్ ట్రెండ్ కి తగ్గట్టు మారలేని చాలామంది సీనియర్ నిర్మాతలు పరిశ్రమ నుంచి నిష్క్రమించారు.

# 'నేను రాసుకునే ప్రతి కథకీ ఆ కథే హీరో'



'పలాస 1978' సినిమాతో విమర్శలు ప్రశంసలు అందుకున్న డైరెక్టర్ కరుణ కుమార్.. ఇప్పుడు "శ్రీదేవి సోడా సెంటర్" అనే వైవిధ్యమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. సుధీర్ బాబు - ఆనంది జంటగా రూపొందిన ఈ చిత్రాన్ని 70ఎంఎం బ్యానర్ పై విజయ్ చిల్లా - శశిదేవి రెడ్డి సంయుక్తంగా నిర్మించారు. 'శ్రీదేవి సోడా సెంటర్' ఈ నెల 27న విడుదల అవుతున్న నేపథ్యంలో దర్శకుడు కరుణ కుమార్ మీడియాతో పలు ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. "పలాస తరహాలో కాకుండా కొంచెం భిన్నంగా గ్రామీణ నేపథ్యంలో సాగే చిత్రం 'శ్రీదేవి సోడా సెంటర్'. ఇప్పటివరకు గోదావరి జిల్లాలంటే అరిటాకులు అమ్మమ్మల ఆప్యాతలు పొలంగట్లనే తెరపై చూశాం. అక్కడి సామాజిక ఆర్థిక కోణాల్ని ఆ నేపథ్యంలో భావోద్వేగాల్ని తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నం ఈ సినిమాతో చేశాం. ఈ కథలో ఓ ప్రేమకథ కూడా ఉంటుంది. నిజ జీవిత ఘటనల ఆధారంగా రూపొందించాం. అమలాపురం చుట్టుపక్కల గ్రామాల బ్యాక్ డ్రాప్ లో సాగే లవ్ స్టోరీ. ఓ సోడా సెంటర్ యజమాని కూతుర్ని ఓ ఎలక్ట్రీషియన్ ప్రేమిస్తాడు. అక్కడి సాంఘిక ఆర్థిక సామాజిక పరమైన ఇబ్బందుల వల్ల వీరి ప్రేమకథ ఏమైందనేదే ఈ సినిమా కంథాంశం" అని కరుణ కుమార్ తెలిపారు. "సుధీర్ బాబు కి రెండు కథలు చెబితే 'శ్రీదేవి సోడా సెంటర్' ను ఎంపిక చేసుకున్నారు. నిర్మాతలు మంచి ఫ్రీడమ్ ఇచ్చారు. ఈ సినిమాలో మణిశర్మగారి కొత్తరకం బాణీలు వింటారు" అని దర్శకుడు అన్నారు. ఇంకా మాట్లాడుతూ.. హీరోయిన్ పాత్ర కోసం కొంతమంది తెలుగు అమ్మాయిలకు ఫోన్ చేయగా కొందరు సినిమాలో 'హీరో ఎవరు?' అని అడిగారు. మరికొందరు వాళ్ల మేనేజర్లకు స్టోరీ చెప్పమన్నారు. అంతేకానీ కథలు ఎవరూ వినలేదు అని కరుణ కుమార్ చెప్పారు. "పది పద్నాలుగేళ్లుగా మనం కథలు చెప్పడం మర్చిపోయి.. ఒక మూస ధోరణిలో వెళ్తున్నాం. పరభాషా చిత్రాలు చూసి తెలుగులో అలాంటివి రావడం లేదని ఆ చిత్రాలను అభినందిస్తుంటాం. నిజానికి 'శంకరాభరణం' 'సిరివెన్నెల' 'జ్యోతి' 'విజేత' 'ఛాలెంజ్' వంటి లిటరేచర్ బేస్డ్ సినిమాలు తెలుగులో వచ్చినన్ని ఇతర భాషల్లో రాలేదు. ప్రపంచాన్ని షేక్ చేసిన 'అరుంధతి' 'బాహుబలి' వంటి సినిమాలు కూడా తెలుగులో వచ్చినవే. విభిన్నమైన కథలు చెబుదామనే నేను ఇండస్ట్రీకి వచ్చాను. నేను రాసుకునే సినిమాలకు కథలే హీరోలు. నా కథని నమ్మిన వాళ్లతోనే సినిమాలు చేస్తాను" అని కరుణ కుమార్ చెప్పారు.'పలాస' చిత్రంలో మొత్తం తెలుగువాళ్లే నటించారు. 'శ్రీదేవి సోడా సెంటర్' లో కూడా 99 శాతం తెలుగు నటులే. వంద శాతం తెలుగు నటీనటులతోనే మొదలుపెట్టాం కానీ.. ఇందులో విలన్ గా నటించిన ఆర్టిస్టుకి కరోనా రావడంతో అతడి స్థానంలో వేరే భాషకు చెందిన నటుడిని తీసుకోవాల్సి వచ్చింది. పది రూపాయలు ఖర్చు అయ్యే పనిని 8 రూపాయలకే చేసి చూపించాలని నేను తపిస్తుంటాను. ఈ సినిమా విడుదల తర్వాతే తదుపరి ప్రాజెక్ట్ ఎవరితో అనేది చెబుతాను అని దర్శకుడు కరుణ కుమార్ చెప్పుకొచ్చారు.ఇకపోతే 'శ్రీదేవి సోడా సెంటర్' సినిమా విడుదల సందర్భంగా దర్శకుడు ఓ ఎమోషనల్ నోట్ రిలీజ్ చేశారు. "సినిమా థియేటర్ ఒక ఎమోషన్. చిన్నప్పుడు అమ్మ నాన్నల ఒడిలో కూర్చొని చూసిన మొదటి సినిమా దగ్గర నుండి ఇప్పుడు నా పిల్లలతో కలిసి పాప్ కార్న్ తింటూ జోకులేసుకుంటూ చూసే సినిమా థియేటర్ నా హృదయానికి దగ్గరగా ఉంటుంది. నేను సినిమావాడ్నయ్యాక రెండో సినిమా కూడా తీసేసాక.. నా రెండో సినిమా "శ్రీదేవి సోడా సెంటర్" కటౌట్ ను నా ఊరు పలాసలో వెంకటేశ్వర థియేటర్ దగ్గర చూసుకున్నప్పుడు కదిలిన జ్ఞాపకాల తుట్ట ఇది" అంటూ తన ఊర్లోని థియేటర్ లో ఖైదీ నంబర్ 786 సినిమా విడుదలైన నాటి సంగతులను గుర్తు చేసుకున్నాడు. "ఇప్పుడు అదే వెంకటేశ్వర థియేటర్ దగ్గర మన బొమ్మ కటౌట్ ను చూసుకోమని ఫ్రెండు ఫొటో పంపిచాడు. ఆ కటౌట్ ను అధునికరించబడిన వెంకటేశ్వర థియేటర్ ను చూసాక చాలా గుర్తొచ్చింది భావోద్వేగం కలిగింది. 'శ్రీదేవి సోడా సెంటర్' ను నేలటిక్కెట్టులో కూర్చొని శ్రీవెంకటేశ్వర థియేటర్ లో చూడాలని ఉంది. నేను త్వరలో వస్తున్నా నేలటిక్కెట్టు ఉందో లేదో? లేకపోతే ఫస్ట్ రో లో కూర్చొని చూస్తా. నేలటిక్కెట్టులో 'శ్రీదేవి సోడా సెంటర్' చూస్తే వచ్చే ఆ కిక్కే వేరు" అని కరుణ కుమార్ రాసుకొచ్చారు.

మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com